RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 349, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 24 - మార్చి - 2026 , వెల రూ.5/-

### అదే జరిగితే సీమైన్స్ పెడతాం: అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్




అగ్రరాజ్యం భూతల దాడులకు దిగే అవకాశముంది

ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంలోకి తీసుకోచ్చనే ప్రచారం సాగుతోంది

### హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలపై టోల్ ఛార్జీ... స్పందించిన భారత్‌లోని ఇరాన్ ఎంబసీ




ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ ఎటువంటి ప్రకటన చేయలేదు

కొందరు వ్యక్తులు చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాన్ని ఇరాన్‌కు ఆపాదించారు

### ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం




5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నాం

రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయి



## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు
### హరీశ్ రావు ఆగ్రహం

- గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చింది
- ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారు
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారు మిగతా.. 2లో




### అసెంబ్లీలో 'బియ్యం' రాజకీయం: ఎగుమతులపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు.. దీటుగా బదులిచ్చిన మంత్రి ఉత్తమ్!

- వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్న
- ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు

# హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం
### ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తాం


- ★ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం
- ★ ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం
- ★ శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు
- ★ కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుంది



హైదరాబాద్: పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. మిగతా.. 2లో

## పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి
### ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

- వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత
- పరిస్థితులు ఆందోళనకంగా ఉన్నాయి
- ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం



ఢిల్లీ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా భారత్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. ఈ యుద్ధం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై, దేశ వాణిజ్యంపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంక్షోభంపై విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇప్పటికే సభకు వివరించారని మిగతా.. 2లో

## విజయమ్మ లేఖ నిజం.. దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి
### దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలి

- ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం
- విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి
- దమ్ముంటే జగనే మాట్లాడాలి




అమరావతి: తమ కుటుంబ ఆస్తుల వివాదంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. తన సోదరుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి మిగతా.. 2లో

### ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే
## రూ. 4,571 కోట్లు ఉంది

- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క
- గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చెల్లిస్తాం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టింది
- రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే



హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మిగతా.. 2లో

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు
### పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం

- ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు.. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం
- ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది
- దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది






అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా మిగతా.. 2లో



### ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది: నారా లోకేశ్

- ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదు
- ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం
- "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను
- "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం మిగతా.. 2లో




### గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి
- గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలి
- ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలి
- రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారు

## హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలపై టోల్ ఛార్జీ...
# స్పందించిన భారత్‌లోని ఇరాన్ ఎంబసీ

ఢిల్లీ: హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున టోల్ ఫీజు విధించనున్నట్లు వస్తున్న వార్తలపై భారతదేశంలోని ఇరాన్ ఎంబసీ స్పందించింది. ఈ ప్రచారాన్ని ఇరాన్ దౌత్య కార్యాలయం ఖండించింది. ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ ఎటువంటి ప్రకటన చేయలేదని స్పష్టం చేసింది. కొందరు వ్యక్తులు చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాన్ని ఇరాన్‌కు ఆపాదించారని తెలిపింది. ఈ మేరకు భారతదేశంలోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. కొంతమంది చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ఎవరూ విశ్వసించవద్దని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాలతో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు సంబంధం లేదని తెలిపింది. హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున టోల్ ఫీజు వసూలు చేయనున్నట్లు ఇరాన్ పార్లమెంట్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుడు అలాయుద్దీన్ బరూజెర్దిని ప్రకటించారని స్థానిక మీడియాలో వార్తలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఖర్చులు పెరగడంతో ఈ ఛార్జీలు వసూలు చేయాల్సి వస్తోందని తెలిపింది.

## అదే జరిగితే సీమైన్స్ పెడతాం: అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

ఢిల్లీ: అమెరికాకు ఇరాన్ మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చింది. అగ్రరాజ్యం భూతల దాడులకు దిగే అవకాశముందని, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంలోకి తీసుకోచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ తీరం లేదా ద్వీపాలపై దాడి చేస్తే పర్షియన్ గల్ఫ్ అంతటా సీమైన్స్ పరుస్తామని ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ హెచ్చరించింది. దీనితో గల్ఫ్ షిప్పింగ్ మార్గాలు, కమ్యూనికేషన్ లైన్లకు తీవ్ర అంతరాయం కలగవచ్చని రాయిటర్స్ కథనం పేర్కొంది. తమ తీరం నుంచే పర్షియన్ గల్ఫ్ ప్రాంత జలాల్లోకి సీమైన్స్ ప్రవేశపెట్టగలమని ఇరాన్ హెచ్చరించింది. దీనితో సుదీర్ఘకాలం గల్ఫ్ ప్రాంతమంతటా హర్మూజ్ జలసంధిలో నెలకొన్న పరిస్థితి ఉంటుందని పేర్కొంది. 1980లలో స్వల్ప సంఖ్యలో పరిచిన సీమైన్స్‌ను తొలగించడానికి 100 మైన్ స్వీపర్లు ప్రయత్నించి విఫలమైన విషయం మరిచిపోకూడదని ఇరాన్ గుర్తు చేసింది. ఇరాన్ చమురు ఎగుమతులకు ఖర్గ్ ప్రాంతం ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ఖర్గ్‌ను ఆక్రమిస్తే ఇరాన్‌పై ఒత్తిడి తేవచ్చని అమెరికా భావిస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే 4,500 మంది సెయిలర్లు, మెరైన్లను అమెరికా మోహరించింది. హెలికాప్టర్లు, ఎఫ్-35 ఫైటర్ జెట్స్, సాయుధ ల్యాండింగ్ వెహికిల్స్‌తో కూడిన బెటాలియన్‌ను కూడా పంపించింది.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం
## డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. "గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్
## ఏపీ తలరాతనే మార్చేసింది: నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు
## హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: ఏవైనా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత రెండు బడ్జెట్‌లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పి గత బడ్జెట్‌లో చెప్పి ఈసారి ఆ ప్రస్తావన కూడా తేలేదని విమర్శించారు.

## అసెంబ్లీలో 'బియ్యం' రాజకీయం: ఎగుమతులపై
## హరీశ్ రావు సంచలన ఆరోపణలు..
## దీటుగా బదులిచ్చిన మంత్రి ఉత్తమ్!

హైదరాబాద్: రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ తెలంగాణ అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌస్ కమిటీ' వేయాలని డిమాండ్ చేసిన హరీశ్ రావు... ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు. ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, వాటాల బేరసారాలు కుదరకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటే తాము చేసే ఆరోపణలపై విచారణకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు. ఇవన్నీ కేవలం నిరాధారమైన ఆరోపణలని, ప్రతిపక్ష నేతలు సిఫార్సు చేసిన వారికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు ప్రస్తావించిన ప్రేమ్ చంద్ గార్గ్‌కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎటువంటి సంబంధం లేదని, ఇది పూర్తిగా తెలంగాణ, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన అధికారిక ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగానే ఎగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని, అయితే అక్కడ అన్ని దిగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ కేవలం తెలంగాణ బియ్యానికి మాత్రమే మినహాయింపు లభించిందని వివరించారు. కేవలం ఒక షిప్‌మెంట్ మాత్రమే కాకినాడ పోర్టులో నిలిచిపోయిందని, అంతకు మించి అక్రమాలు ఏవీ జరగలేదని మంత్రి సభలో స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు
# ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి

ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు.

ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత

గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం

సంక్షోభ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాం. నేను స్వయంగా రెండు దఫాలుగా చాలా పశ్చిమాసియా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడాను. భారతీయులకు పూర్తి భద్రత కల్పిస్తామని వారంతా హామీ ఇచ్చారు" అని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని చెబుతూ, వారి కుటుంబాలకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూస్తున్నామని వివరించారు.

ఇప్పటికే 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఒక్క ఇరాన్ నుంచే 700 మంది మెడికల్ విద్యార్థులతో సహా వెయ్యి మంది వచ్చారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ పాఠశాలల్లో 10, 12వ తరగతి పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిందని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

### రైతులపై ప్రభావం పడకుండా చర్యలు

పశ్చిమాసియా సంక్షోభం రైతులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. "రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేయడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. గత కొన్నేళ్లుగా మేం తీసుకున్న చర్యల వల్ల వివిధ మార్గాల్లో ఎరువుల దిగుమతి సాధ్యమైంది. రైతులకు 'మేక్ ఇన్ ఇండియా' ఎరువుల ప్రత్యామ్నాయాన్ని కూడా ఇచ్చాం" అని ఆయన వివరించారు. డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రైతులకు 22 లక్షలకు పైగా సోలార్ పంపులను అందజేసినట్లు గుర్తుచేశారు.

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రత్యామ్నాయాలు

ఇలాంటి క్లిష్ట సమయాల్లో ఇథనాల్ బ్లెండింగ్‌పై భారత్ దృష్టి సారించడం సత్ఫలితాలనిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. "ఇథనాల్ బ్లెండింగ్ కారణంగా మనం ఇప్పుడు ఏటా 4.5 కోట్ల బ్యారెళ్ల చమురు దిగుమతిని ఆదా చేస్తున్నాం" అని వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలకు 15,000 ఈ-బస్సులను అందజేశామని తెలిపారు. పశ్చిమాసియా ఇంధన అవసరాలకు ప్రధాన వనరు అయినప్పటికీ, అక్కడి అంతరాయాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు చాలా బలంగా ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రసాయనాలు, ఫార్మా, పెట్రోకెమికల్స్ వంటి రంగాలకు అవసరమైన దిగుమతుల కోసం ప్రత్యామ్నాయ వనరులను అన్వేషిస్తున్నట్లు, అలాగే భారతీయ వస్తువులను ప్రోత్సహించడానికి కొత్త ఎగుమతి మార్గాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

## గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

అమరావతి: రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించడమే సరైన మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించగా.. దీనిని 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా లక్ష్యం నిర్దేశించారు. నిలిచిపోయిన శ్రీకాకుళం - కాకినాడ పైప్‌లైన్ పునరుద్ధరణ కోసం కేంద్ర మంత్రికి తక్షణమే లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలన్నారు. వాణిజ్య రంగంలో సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 'నేచురల్ గ్యాస్ పాలసీ'ని వచ్చే కేబినెట్ సమావేశం ముందుకు తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేయాలన్నారు. గత ఐదు రోజులుగా గృహావసరాలకు రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు.

### పంట నష్టంపై మార్చి 26లోగా నివేదిక

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 26వ తేదీలోగా పంట నష్టంపై పూర్తిస్థాయి అంచనాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో జీఎస్‌డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరిగిన నేపథ్యంలో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

### పాలనలో టెక్నాలజీ వినియోగంపై ప్రశంస

టెక్నాలజీ వినియోగంతో అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యే నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ మెరుగుపడిందని, భక్తుల నిరీక్షణ సమయం తగ్గి దాదాపు 20 శాతం అదనపు దర్శనాలు సాధ్యమయ్యాయని వివరించారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుతో ప్రసాదం నాణ్యత పెరిగిందని, భక్తులు, శ్రీవారి సేవకుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా మెరుగైన ప్రజా సేవల కోసం ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీటీవీల ద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెంచేలా చూడాలని, ఇందుకు పొరుగు రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచాలని, ప్రభుత్వ శాఖలు డేటాను సమర్థంగా వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో
# మరో కీలక ముందడుగు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే
# రూ. 4,571 కోట్లు ఉంది

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.

## హైదరాబాద్ ను మూడు ప్రత్యేక
# జోన్లుగా విభజిస్తున్నాం

మొదటి పేజి తరువాయి



నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు. నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# విజయమ్మ లేఖ నిజం..
## దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి

మొదటి పేజి తరువాయి

వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఆస్తుల వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి వైఎస్ విజయమ్మ విడుదల చేసిన లేఖలోని ప్రతి అక్షరం నిజమని, దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. సోమవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం

వివేకానంద రెడ్డిది హత్య అని తాను నిజం మాట్లాడటమే నేరమైందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. "నిజం చెప్పినందుకే నాపై ఇంతగా విరుచుకుపడుతున్నారు. వివేకా హత్య కేసులో సాక్షి మీడియా ఏడు గంటల పాటు గుండెపోటు అని ఎందుకు ప్రచారం చేసిందో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు లేదు. దానికి సమాధానం చెప్పాల్సింది అవినాష్ రెడ్డి, సాక్షిని నడుపుతున్న భారతీ రెడ్డి. ఆ విషయంపై మాట్లాడలేక, ఆస్తులంటూ కొత్త వివాదాన్ని సృష్టిస్తున్నారు," అని షర్మిల విమర్శించారు. తాను ఆస్తుల కోసం పాకులాడుతున్నట్టు, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారినట్టు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. తన పోరాటం ఆస్తుల కోసం కాదని, ఒకవేళ అదే తన అజెండా అయితే తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే పార్టీ పెట్టేదాన్నని స్పష్టం చేశారు. జగన్‌తో తాను సంతకం చేసిన ఎంఓయూ పత్రాలను ఇన్నాళ్లూ కోర్టుకు సమర్పించలేదని, కేవలం జగన్ తన తల్లిపై కేసు వేయడం వల్లే ఆ పత్రాలు బయటకు వచ్చాయని వివరించారు.

విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి

తన తల్లి విజయమ్మ విడుదల చేసిన లేఖపై వైసీపీ సైతాన్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని షర్మిల తిప్పికొట్టారు. "విజయమ్మ అంటే రాజశేఖర్ రెడ్డి గారిలో సగం. ఆయన ఆశయాలకు సజీవ రూపం. అలాంటి వ్యక్తి, నలుగురు బిడ్డలకు ఆస్తి సమానంగా పంచాలన్నది రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశమని, జగన్ అన్యాయం చేస్తున్నాడని లేఖలో స్పష్టంగా రాశారు. ఈ గోబెల్స్ ప్రచారం ఆపాలని కూడా చెప్పారు. ఇకనైనా డీసెన్సీ ఉన్నవాళ్లు ఎవరూ ఈ విషయం మాట్లాడరు. ఇంకా మాట్లాడుతున్నారంటే, మొరగడం కుక్కల నైజం అనుకోవాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ లేఖలోని సంతకం తన తల్లిది కాదని, ఒత్తిడితో పెట్టించానని వైసీపీ ప్రచారం చేస్తోందని, నిజంగానే ఆ సంతకం ఆమెది కాకపోతే విజయమ్మే స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జగన్ అయినా తన తల్లితో మాట్లాడించి నిజానిజాలు చెప్పించొచ్చు కదా అని నిలదీశారు.

దమ్ముంటే జగనే మాట్లాడాలి

ఈ ఆస్తుల వివాదం పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనిపై మాట్లాడాల్సింది జగన్మోహన్ రెడ్డి అని షర్మిల అన్నారు. "ఇది జగన్ వ్యక్తిగత, ఆస్తులకు సంబంధించిన విషయం. దీనిపై ఆయన పార్టీ నేతల చేత, సోషల్ మీడియా సైన్యం చేత ఎందుకు మాట్లాడిస్తున్నారు? రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశం, ఇద్దరం కలిసి సంతకాలు చేసిన ఎంఓయూ గురించి తెలిసిన జగన్ మాట్లాడాలి కదా? అంటే, ఆయనకు మాట్లాడే దమ్ము లేక ఇతరుల వెనుక దాక్కుంటున్నారని అనుకోవాలా?" అని షర్మిల ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేక హోదాను, పోలవరాన్ని తాకట్టు పెట్టి మోదీకి దత్తపుత్రుడిగా మారింది జగనేనని, తాను కాదని ఆమె ఆరోపించారు.

వైసీపీ నేతలపై తీవ్ర వ్యాఖ్యలు

రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసమే తాను, తన తల్లి రాజకీయాల్లో ఉన్నామని, జగన్‌లా స్వార్థ రాజకీయాలు చేయడం లేదని షర్మిల అన్నారు. ఫ్రంట్ పేజీలో రాజశేఖర్ రెడ్డి గారి ఫోటో వేసుకుని సత్యమేవ జయతే అని చెప్పుకునే సాక్షి పత్రికకు నిజం పట్ల గౌరవం లేదని విమర్శించారు. జగన్‌కు నిజం వైపు నిలబడే ధైర్యం లేకపోవడం వల్లే తన పార్టీలోని నాయకులతో తనపై విమర్శలు చేయిస్తున్నారని షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాళ్లను నాయకులు అనాలో, కుక్కలు అనాలో మీరే అనుకోండి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జగనే అని, ఆయన దర్శకత్వంలోనే ఈ నాటకం నడుస్తోందని ఆమె ఆరోపించారు.

# మానవుడే మాధవుడు.!

**-నిర్గుణ తత్వ మహారాజ్ ఉద్బోధ**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**



(నేటిశుభోదయ) మార్చి 23.:ఏర్గట్ల మండలంలోని తడపాకల్ గోదావరి నదీ తీరాన గల శ్రీ దత్త సాయిబాబ మందిరం పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక విజ్ఞాన మహాసభల్లో భాగంగా పీచర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ విశ్వేశ్వరానందగిరి స్వామి బ్రహ్మ ముహూర్త కాలంలో "మేల్కొలుపు" గానమృతం చేశారు. తదనంతరం నిర్గుణ తత్వ మహారాజ్ సారథ్యంలో శిష్యులు, భక్తులు సామూహికంగా భజన పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, గోదావరి నదికి వెళ్లి నదిలో శివాలయానికి ప్రత్యేక పూజలు చేసి, గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మిక మహాసభల్లో వక్తలు శ్రీధరానంద భారతి స్వామి, వేద పునీతానంద భారతి స్వామి మాట్లాడారు. ఆశ్రమాలయ వ్యవస్థాపకులు, విజ్ఞాన మహాసభల కన్వీనర్ శ్రీ నిర్గుణ తత్వ మహారాజ్ ప్రసంగిస్తూ మానవుడే మాధవుడు అంటే ప్రతి మనిషిలోనూ దైవం (మాధవుడు) అంతర్లీనంగా ఉన్నాడని అర్థం. అజ్ఞానం, భ్రమలను తొలగించుకుని అత్మజ్ఞానన్ని పొందిన మానవుడే దేవుని స్వరూపం. మంచిని తలపెట్టి సత్కర్మలు ఆచరించే నరుడే దైవత్వనికి చేరువవుతడు. నిత్యజీవితంలో కష్టాల్లో ఉన్నవారికి సహాయ పడేవారే ఇహాలోక మాధవులుగా పరిగణించబడతారు అని అన్నారు. కార్యక్రమంలో వేద ప్రకాశానందగిరి, అరుణానంద మాతాజీ, శ్రీశైలం మాతాజీ, నిరకార శివపరమాత్మ విశ్వవిద్యాలయం హైదరాబాద్ కు చెందిన సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, పద్మశ్రీ, లక్ష్మీ రాజేశ్వర్ దంపతులు, మాందాపూర్ నర్సింహారెడ్డి, సత్యం (ఫోటోగ్రాఫర్), మీడియ కన్వీనర్ కంకణాల రాజేశ్వర్, తడపాకల్, ఆర్మూర్, వేల్పూర్, నిజామాబాద్, పీచర, తాళ్లరాంపూర్, మనోహరబాద్, పాలెం, తొర్తి తదితర గ్రామలకు చెందిన భక్తులు, కార్యకర్తలు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ షేక్ మక్బూల్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం 23వ డివిజన్ లో సోమవారం స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ ఫోర్ లీడర్ షేక్ మక్బుల్ ముస్తఫా నగర్ లోని రోడ్ నెంబర్- 3లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. 2025 -26 సంబంధించి డివిజన్ అభివృద్ధి పనులకు కేటాయించిన 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ మక్బూల్ మాట్లాడుతూ శాంతినగర్ ఎస్పీ ఆఫీస్ రోడ్డు, విద్య నగర్ ప్రాంతాల అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. పార్కు, గ్రంథాలయం అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులు తెచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. డివిజన్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని గుర్తించి డివిజన్ ప్రజలు



తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్కే జానీ, ఎండి జబ్బర్, రాజు, శ్రీకాంత్, ఎస్.కె చాందు, తహేర, ఉమా, వాణి, కృష్ణవేణి, లక్ష్మి, కోటేశ్వరరావు, దామోదర్, ఎస్.కె ఇమామ్, ఎస్.కె మోనాప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్బా. ప్రయివేటు క్లబ్బా

**- అక్రమ వసూళ్లు లెక్కలపై అనుమానాలు**

**తాళాలు కొద్దిమందికే, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ**

**- కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి**

**- టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రెస్ క్లబ్లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్-2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ.1000 నుంచి రూ.3000 వరకు ఎటువంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు, ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఇప్పటివరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్ క్లబ్లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వహించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, నాగకృష్ణ, శ్రీధర్, వెలిగొండ వెంకట్, రవి, మొగిలి నాగేశ్వర రావు, ఎం.ఎస్. చిన్ని, మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగ యోనా, తిరుపతి కొండలరావు, పి.శ్రీను, సవల బాలరాజు, నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



నేరేడ్ మెట్, మార్చి 23: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నేరేడ్ మెట్లోని భగత్ సింగ్ నగర్లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సానాది శంకర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ దేశభక్తి, త్యాగం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సవుళ్ల శ్రీనివాస్, ఎల్. కృష్ణయ్య, బాల నరసింహ లింగం, రాజు సత్యనారాయణ, శివ కుమార్, సాయి గౌడ్, బాలకృష్ణ గౌడ్, జయమ్మ, రాజ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుకు అధికారుల తక్షణ స్పందన

**డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపు**

**- పేద కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా అధికార యంత్రాంగం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుపై అధికారులు స్పందించి, మానవీయ కోణంలో చర్యలు చేపట్టారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన రాయల రమేశ్, సులోచన దంపతులు 20 ఏళ్ళ క్రితం ఖమ్మం నగరానికి వలస వచ్చారని, వీరి చిన్న కుమారుడు అజయ్ (18) మెదడు ఎదుగుదల లోపించి మంచానికే పరిమితమయ్యాడని, తమకు సొంత ఇల్లు లేని కారణంగా కిరాయి ఇండ్లు లభించక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు.దీనిపై స్పందించిన అధికారులు, ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించారు. ఇట్టి విషయంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అల్లిపురంలోని డబుల్ బెడ్ రూంల సముదాయంలో బ్లాక్ నెంబర్ 5 నందు జి7 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తూ ఉత్తర్వులను రమేష్-సులోచన దంపతులకు సోమవారం అందజేశారు. జిల్లా పరిపాలన తక్షణ స్పందనతో ఆ కుటుంబానికి నూతన ఆశలు కలిగినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలపై జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవకు ప్రజలు అభినందనలు తెలిపారు.

# మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాస శిక్షణ



మల్కాజిగిరి, మార్చి 23: విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధి అవకాశాల విభాగం, వృత్తి మార్గదర్శక విభాగం ఆధ్వర్యంలో డా. ఎస్. రాజేశ్ కుమార్ నిర్వహించినట్లు ఉప ప్రధానాచార్యులు అడవి రాజు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సమాజంలో ఉన్నత స్థానం సాధించేందుకు సానుకూల దృక్పథం అవసరమని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రేరణాత్మక వక్త శశాంక్ పాలోజు విద్యార్థులను ఉత్తేజపరిచేలా ప్రసంగించారు. జీవితంలో సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం విజయానికి తొలి అడుగని పేర్కొన్నారు. కల, కోరిక, లక్ష్యం మధ్య తేడాను వివరిస్తూకల తాత్కాలిక ఆలోచన మాత్రమే, కోరిక దానిని సాధించాలనే ఆసక్తి, లక్ష్యం మాత్రం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు నడిపించే దిశ అని తెలిపారు.ప్రేరణ, ఉత్సాహం, లక్ష్యం ఈ మూడు పరస్పరం అనుసంధానమై విజయానికి దారి తీస్తాయని, వ్యక్తిత్వ వికాసానికి క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల దృక్పథం కీలకమని వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ మహిళా క్రీడాకారిణి అరుణిమా సిన్హా జీవిత గాథను ఉదాహరణగా చూపిస్తూ ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంతో ముందుకు సాగితే అసాధ్యాన్ని సాధ్యంగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు డా. ఎస్. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణలు విద్యార్థుల భవిష్యత్కు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రధానాచార్యులు గుణాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. హిందీ ఉపాధ్యాయుడు జగన్ క్రమశిక్షణ, కష్టపడే అలవాటు విజయానికి మూలమని వివరించారు.చివరిగా విద్యార్థులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించగా వారు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సమన్వయ బాధ్యతలను శైలజ నిర్వహించగా, కృతజ్ఞతలను పొన్నాల అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ :::ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నడ్డి చందు తనకు లంగ్ క్యాన్సర్ వచ్చిందని, వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. చిన్న వెంకయ్య సర్వే నెంబర్ 175/ఘ లో వారసత్వ భూమి 17 ఎకరాల 30 గుంటల భూమి ఉందని, అందులో 7 ఎకరాల 3 గుంటల భూమి కొందరు ఆక్రమించుకున్నారని, దీనిని విచారించి, వారసత్వ హక్కులను పరిశీలించి తమ భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తగుచర్యలు తీసుకోవాలని కామేపల్లి తహసీల్దార్ ను ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం గోపాయిగూడెం గ్రామానికి చెందిన షేక్ పెంటు సాహెబ్ తనకు వికలాంగుల ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన సామాజిక కార్యకర్త కే. వెంకన్న కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు భగత్ సింగ్ కవి సిద్ధప్ప వరకవి స్మృతిలో ఘన నివాళి



నేరెడ్ మెట్, మార్చి 23: మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం మల్కాజ్గిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్లోని వీధి నెం. 28లో విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి, తెలంగాణ తొలి సమాజ కవి సిద్ధప్ప వరకవి 42వ వర్ధంతి సందర్భంగా స్మారక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఈ ఇద్దరు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగం, సమాజంలో చైతన్యం తీసుకొచ్చిన సిద్ధప్ప వరకవి సాహిత్య సేవలను గుర్తు చేసుకున్నారు.అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ, మహనుభావుల జీవితాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని, వారి జయంతులు, వర్ధంతులు నిర్వహించడం ద్వారా సమాజంలో చైతన్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్తారి, సాంబరాజు, భాస్కర్, మహేష్ ముదిరాజ్, చైతన్య , భారత్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త వేసే ప్రదేశాలను శుభ్రం చేయించి, ఫ్లెక్సీల ఏర్పాటు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-:దమ్మపేట మండల కేంద్రంలో చెత్త వేసే ప్రదేశాలను గుర్తించి జేసీబీ సహాయంతో శుభ్రం చేయించి చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు, ఆ స్థలాల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే ప్రక్రియ సోమవారం దమ్మపేట పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. చెత్త వేసే ప్రదేశాలలో చుట్టూ ప్రక్కల నివాసం ఉండే ప్రజలను పిలిపించి పరిసరాల పరిశుభ్రత వివరించి, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యకుండా బాధ్యత వహించి దమ్మపేట గ్రామ పంచాయతీకి సహకరించాలి అని తెలియజేశారు. రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని హెచ్చరిస్తూ, "ఇక్కడ చెత్త వేయరాదు" అనే ఫ్లెక్సీలలో వ్రాయించి ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వలన దుర్గంధం,



వ్యాధులు వ్యాపిస్తాయి అని రూ.500/- వరకు చెత్త వేసే వారికి జరిమానా అని వివరంగా తెలియజేసి, చెత్త వేసే ప్రదేశాల స్థల యజమానులకు ఎత్తుపాటి లింక్డ్ మెష్ ఏర్పాటు చేయాలి అని, ప్రజల్లో అవగాహన పెరిగి, రోడ్ల పై వేసే చెత్తను వెయ్యకుండా పంచాయతీ ట్రాక్టర్లలో వేసే విధంగా అవగాహన కల్గించే కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం బంజారా కాలనీ చెరువు కట్టకు వెళ్ళే మార్గంలో డ్రైనేజ్ లను పూడిక తీసే పనులను పరిశీలించారు. తదనంతరం బంజారా కాలనీ లో మంచినీటి సరఫరా చేసే పైపుల డ్యామేజ్ ను గుర్తించి పైపుకు ప్యాచీ వేసే స్థలమును పరిశీలించారు. శిథిలాస్థితిలో ఉన్న ఇండ్ల పరిసరాలను శుభ్రం చేయించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, గ్రామస్తులు ధర్మాసోతు నరేష్, పగడాల గోపి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఇటీవల ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి,శాలువాలతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు చితమల్ల రవికుమార్, దేవత్ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాటి నర్సయ్య, యాసబోయిన శ్రీశైలం, తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసెంబ్లీని ముట్టడించిన గజ్వేల్ బిజెపి నాయకులు బండారు మహేష్, లక్ష్మణ్ గౌడ్



గజ్వేల్, 23 మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో "6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి" అనే డిమాండ్తో నేడు భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చిన సందర్భంగా నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం నుండి నియోజకవర్గ నాయకులు బండారి మహేష్ గారు మరియు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ గారు బిజెపి నాయకులతో కలిసి అసెంబ్లీని ముట్టనించడం జరిగింది. ఈ సందర్భంగా బండారు మహేష్ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటం. అక్రమ అరెస్టులు, నిర్బంధాలు వంటి చర్యలతో ఈ ఉద్యమాన్ని అణచివేయాలన్న ప్రయత్నాలు ఎంత చేసినా, ప్రజల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలతోని ఓట్లను వేయించుకొని ప్రజా పాలన అని చెప్పి ప్రజలను ముంచే పార్టీగా మారిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను వెంటనే పూర్తి మొత్తంలో అమలు చేయాలని చేసేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకత్వంలో ఈ ఉద్యమం మరింత బలంగా ముందుకు సాగుతుందని. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజల న్యాయం కోసం బీజేపీ ఎప్పటికీ వెనుకడుగు వేయదని గుర్తు చేశారు.

# అసెంబ్లీ ముట్టడి యత్నం విఫలం బిజెపి నాయకుల అరెస్ట్, అనంతరం విడుదల




నేరెడ్ మెట్,మార్చి 23: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న విధి విధానాలకు నిరసనగా బిజెపి చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించారు.అసెంబ్లీ ముట్టడికి ముందుకు సాగేందుకు ప్రయత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకుని, ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ నేతృత్వంలో పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్కు తరలించి, సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన విధి విధానాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతోనే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.అరెస్ట్ ఐనా వారిలో జిల్లా అధికార ప్రతినిధి ఉడుత నవీన్ కుమార్, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పండికొండ కిరణ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, బీజేవైఎం నాయకుడు కిరణ్ ముదిరాజ్, న్యాయవాది పవన్, ఓబీసీ నాయకులు దొమ్మటి సంతోష్, మంగేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

# బోనకల్ మెయిన్ సెంటర్ అభివృద్ధిపై సర్పంచ్ జ్యోతి కొండ ప్రత్యేక దృష్టి

**అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి మురికి కంపుకొట్టకుండా చర్యలు తీసుకున్న సర్పంచ్**

**మెయిన్ సెంటర్లో ట్రాఫిక్ జామ్ కాకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించిన పంచాయతీ పాలకవర్గం**

బోనకల్, మార్చి 23 :: బోనకల్ మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ అభివృద్ధిపై గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా పునరుద్ధరించి, డ్రైనేజీ పై చిన్న గోడను నిర్మించి మురికి కంపు రాకుండా పూర్తిగా మూతలతో నింపి శుభ్రంగా మరియు సక్రమంగా మార్చడం జరిగింది. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గణనీయంగా తగ్గాయి.మెయిన్ సెంటర్లో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వాహనదారుల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను పంచాయతీ పాలకవర్గం కేటాయించింది. ప్రధానంగా సెంటర్లోని ఎం జి బి బ్యాంక్ మరియు కూరగాయల మార్కెట్ ఎదురుగా అలాగే బ్రిడ్జి చివరి భాగంలో బైక్ పార్కింగ్ స్థలాలను కేటాయించింది. ఈ



చర్యల వల్ల రహదారులపై రద్దీ తగ్గి, ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులకు సౌకర్యం కలిగింది.బోనకల్ నుండి జగ్గయ్యపేట వెళ్లే ఆటోలకు కూడా పార్కింగ్ స్థలాన్ని కేటాయించడం జరిగింది."సుప్రత పరిశుభ్రతే మా ధ్యేయం" అని సర్పంచ్ జ్యోతి కొండ పేర్కొంటూ, గ్రామాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.మెయిన్ సెంటర్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సందర్శించిన బోనకల్ మండల ఎంపీడీవో రమాదేవి ఎస్సై పొదిలి వెంకన్న సర్పంచ్ మరియు పంచాయతీ పాలకవర్గం పనితీరును అభినందించారు. గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ కొండ , గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, వార్డు సభ్యులు పోటు వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, షేక్ నాగుల్ మీరా, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని, సుధాకర్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీను, భారతీయ జనతా పార్టీ నాయకులు గూగులోతు నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్, గంగుల పుల్లయ్య, షేక్ బాజీ, జరుపల శివకృష్ణ, గుగులోతు శ్రీను, స్థానిక వ్యాపారస్తులు సెల్ పాయింట్ రాము, కలవల బాబు, వాచ్ షాప్ ప్రసాద్, కాలేబు , వీరయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు మల్టీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు , స్థానిక వ్యాపారస్తులు బోనకల్ ఖమ్మం సెంటర్ లో ఈ మార్పులపై హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## త్యాగధనుల బాటలో పయనిద్దాం నవసమజన్ని నిర్మిద్దాం

**సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 23. :త్యాగం అగ్నిజ్వాలగా దహించుకుంటు, దేశభక్తి దీప్తిగా వెలుగొందుతు, స్వేచ్ఛ స్వప్నన్ని సాకరం చేయాలనే అచంచల సంకల్పంతో నవయౌవనాన్ని అర్పించిన విప్లవ వీరులు భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ ల త్యాగల పోరాట స్ఫూర్తితో సమాజంలో న్యాయం, సమానత్వం, దేశభక్తి విలువలను పరిరక్షిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. స్వేచ్ఛ కోసం ఉరికంబాలను సైతం చిరునవ్వుతో ఆలింగనం చేసిన విప్లవ మహావీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి(షాహిద్ దివస్) సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో వారి చిత్రపటాలకు ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అణచివేతకు ఎదురు నిలిచి, న్యాయం కోసం నిర్భయంగా పోరడిన ఈ మహనీయుల త్యాగలు భారత స్వాతంత్ర్య చరిత్రలో అజరామరమైనవని పేర్కొన్నారు. వారి విప్లవాత్మక ఆలోచనలు, దేశభక్తి భావాలు నేటి యువతకు దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. అమరవీరుల ఆశయలను ఆచరణలో నిలబెట్టడం, సమాజంలో సమానత్వం, న్యాయం, బాధ్యతను పెంపొందించడం ద్వారనే వారికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. యువత దేశభక్తిని ఆచరణలో చూపిస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయలని పిలుపునిచ్చరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల27న ఆర్టిఏ రంగారెడ్డి పరిధిలోకి వచ్చే వాహనాలకు బహిరంగ వేలం

**:డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్,సెక్రటరీ ఆర్టిఏ రంగారెడ్డి పి.సదానంద.**

రాజేంద్రనగర్,మార్చి23(నేటి శుభోదయ):రవాణా శాఖ-మోటార్ వాహనాలు వేలం నోటీసు-ఆర్టీసీ డిపోలో ఉన్న వాహనాలు,ఆర్టిఏ రంగారెడ్డి పరిధి విస్తృత ప్రచారం కోసం వార్తాపత్రికలలో ప్రచురించవలసిందిగా కోరుతూ సంబంధించి.ఆర్టిఏ రంగారెడ్డి పరిధిలోకి వచ్చే వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించాలని మేము భావిస్తున్నాము.దీనికి సంబంధించి,ఈ క్రింద పేర్కొన్న వేలం నోటీసును అన్ని వార్తాపత్రికలలో ప్రచురించడానికి తగిన ఏర్పాటు చేయవలసిందిగా మీ కార్యాలయాన్ని కోరుతున్నాము.ఆర్టీసి డిపోలో పెద్ద సంఖ్యలో వాహనాలు సుదీర్ఘకాలంగా ఉండటం వల్ల పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి,కాబట్టి దీనికి విస్తృత ప్రచారం అవసరం."జాబితాలో పేర్కొన్న వాహనాల రిజిస్టర్డ్ యజమానులు,స్వాధీనంలో ఉన్న వ్యక్తులు లేదా ఫైనాన్సియర్లు,సంబంధిత అధికారి నుండి 27-03-2026 లోపు లేదా అంతకంటే ముందుగా వాహన విడుదల ఉత్తర్వులను పొందవలసిందిగా దీని ద్వారా తెలియజేయడమైనది.అలా చేయని పక్షంలో,జతచేయబడిన జాబితాలోని వాహనాలు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బహిరంగ వేలంలో విక్రయించబడతాయి.ఈ విషయంలో మీ సహకారం మద్దతుకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్,సెక్రటరీ ఆర్టిఏ రంగారెడ్డి పి.సదానంద తెలిపారు.

## గురుకుల కళాశాలలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు




శామీర్ పేట,మార్చి 23:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థినుల కోసం సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు చెందిన డాక్టర్ వి. శోభ, ఆర్‌బీఎస్‌కే బృందం వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.విద్యార్థినుల్లో రక్తహీనత, ఎలర్జీ, ఆస్తమా, థైరాయిడ్, రుతుస్రావ సమస్యలు, రక్తపోటు తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స అందించారు. సుమారు 120 మంది విద్యార్థినులను పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. మరింత పరీక్షలు అవసరమైన వారికి ప్రయోగశాల పరీక్షలు, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే చేయించుకోవాలని సూచించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రాత్ మాట్లాడుతూ రాబోయే సెమిస్టర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థి నాయకులు దీప్తి, హర్షిత, నక్షత్ర పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 23ఎస్ ఎమ్ పి టీ 1విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ భాగ్య లక్ష్మి బృందం

## శ్రీరామనవమి వేడుకలకు పంచలోహ విగ్రహాల విరాళం



శామీర్ పేట,మార్చి 23: తూంకుంట గ్రామంలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఉత్సవ మూర్తుల పంచలోహ విగ్రహాలను గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యాంసాని సురేష్ కుమారుడు యాంసాని విశ్వనాథ్ ఆలయానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి విగ్రహాలను స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఈ దాతృత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.23ఎస్ ఎమ్ పి టీ 2 పంచలోహ ఉత్సవ విగ్రహ లను విరాళంగా అందించిన మాజీ సర్పంచ్ యాంసాని సురేష్ తనయుడు యాంసాని విశ్వనాథ్



## జాతీయ సమైక్యత శిబిరంలో ప్రతిభ చాటిన ప్రశాంతి



శామీర్ పేట , మార్చి 23: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎంఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ప్రశాంతి జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని ప్రతిభ చాటింది. కర్ణాటకలో మార్చి 11 నుంచి 17 వరకు నిర్వహించిన ఈ శిబిరంలో ఆమె తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించి, వివిధ రాష్ట్రాల విద్యార్థులతో సాంస్కృతిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ ప్రశాంతిని అభినందిస్తూ ఆమె ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు జాతీయ స్థాయి కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం కళాశాల లక్ష్యమని తెలిపారు.ఈ విజయానికి మార్గదర్శకత్వం వహించిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ కె. అనిత సేవలను అభినందించారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చలమల వెంకటేశ్వర్లు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో ప్రశాంతి, డాక్టర్ ఇష్రత్, డాక్టర్ కె. అనిత, చలమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.23ఎస్ ఎమ్ పి టి 3 ప్రశాంతి అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ తదితరులు

## – "ఓకే ఒక్కడు"– 8వ రోజుకు ఇండ్ల స్థలాల పోరాటం

**ప్రధాన సమస్యను పట్టించుకోని యూనియన్ నాయులు**

**యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు పోరాటానికి సిద్ధం కావాలి**




ఖమ్మం, అక్షిత మీడియా ::జిల్లా మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఇచ్చిన 23.02 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలుగా అప్పగించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కొరకొప్పుల రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావించే జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని అమలు చేసుకునేందుకు ముందుకు రాకపోగా అందరి ఇళ్ల స్థలాల కై పోరాటం చేస్తున్న వారికి మద్దతు తెలపకపోవడం చాలా బాధాకరమన్నారు. పోరాటం చేయకుండా ఇళ్ల స్థలాలు రావని గత రెండున్నర దశాబ్దాల కాలంగా అర్హులైన జర్నలిస్టులందరికీ తెలిసిన విషయమే. యూనియన్లు ఆయా సంఘాల కార్యక్రమాలకు, సభలు సమావేశాలకు జర్నలిస్టులను వాడుకోవడమే కానీ వారి ప్రధాన సమస్య ఇండ్ల స్థలాల సమస్యను తీర్చేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. సమాజంలో ప్రతి సమస్య పరిష్కారం కావాలంటే పోరాటం చేయక తప్పదం లేదని, అదే తరహాలో నేడు ఆశా కార్యకర్తల జీతాలను పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేయాలని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జర్నలిస్టులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. నాయకుల మాటలు నమ్మి ఇప్పటికే రెండున్నర దశాబ్దాల కాలం మోసపోయావని ప్రతి జర్నలిస్టు గమనించాలన్నారు. సమాజంలో ప్రజలందరి సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాల అమలు కోసం, జీతభత్యాలు లేకపోయినప్పటికీ, కాల పరిమితి లేకుండా రాత్రింబగళ్లు కష్టపడి జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను మోసం చేసే ప్రభుత్వాలు భవిష్యత్తులో మనుగడను కొనసాగించలేవని పేర్కొన్నారు. భార్యా, పిల్లలు, కుటుంబ నేపథ్యాన్ని వదిలి గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ యూనియన్లు, నాయకులు గుర్తించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. మార్చి 31 అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే పోరాటాన్ని రిలే నిరాహారదీక్ష గా కొనసాగిస్తానని, కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులు స్వతంత్రంగా ఆలోచించి తమ సమస్యగా పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ప్రజావాణికి వచ్చే అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**:జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**




రాజేంద్రనగర్,మార్చి23(నేటి శుభోదయ):ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (53) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ10,ఇతర శాఖలకు 43,మొత్తం 53 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## విద్య అందరికి సమానమే

**విద్య తోనే మనం ఎదేనా సాధించగలం**

**సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు**



సదాశివపేట మార్చి 23 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట మండలంలోని కంబాలపల్లి లోవెస్ట్ బెంగాల్ కు చెందిన దంపతులు (వి )ఫార్మ్ కంపెనీలో పనిచేస్తున్నారు తమ కుమారుడు చదువు కోసం కంబాలపల్లి సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబుని కలిసివారి కుటుంబం గురించి వాళ్లు పడ్తున్న కష్టం గురించి చెప్పుకున్నారు.కంబాలపల్లి గ్రామ సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు (లోకల్ నాన్ లోకల్ )అని చూడకుండా వెంటనే స్పందించి గమ్ చార్టిసిటీ యాజమాన్యం మోహన్ దాస్ ని కలిసివారి యొక్క సమస్యల గురించి చెప్పి వారి కుమారుడు ని4 వ తరగతి లో అడ్మిషన్ చేపించడం జరిగింది. విద్య అందరికి సమానమే విద్య తోనే మనం ఎదేనా సాధించగలం అని సర్పంచ్ చెప్పడం జరిగింది.వారి కుటుంబ సభ్యులు సర్పంచ్ కిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ ఆంజనేయులుఇంతియాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై బిజెపి గర్జన అసెంబ్లీ ముట్టడితో ఉద్రిక్తత



శామీర్ పేట , మార్చి 23: రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా బిజెపి చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. హైమారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆరోపించారు. అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వంపై తమ నిరసనలు మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 23ఎస్ ఎమ్ పి టీ 4పోలీస్ ల అదుపులో మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. హైమారెడ్డి తదితరులు

## మురళీధర్ రావు కు స్వాగతం పలికిన వేణుమాధవ్.



సదాశివపేట మార్చి 23 నేటి శుభోదయప్రతినిధి:సదాశివపేట బైపాస్ రోడ్లో హైద్రాబాద్ నుండి ఝురానంఘం కు వెళుతున్న బిజెపి జాతీయనాయకుడు మురళీధర్రావు ఝురాసంఘంలోని కేతకి సంగమేశ్వరదేవాలయానికి పూజలు చేయడానికి వస్తున్న సందర్భంగా బిజెపీ మాజి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలతో కలిసి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. సోమవారం సదాశివపేట బైపాస్ రోడ్లో హైద్రాబాద్ నుండి ఝురానంఘం కు వెళుతున్న బిజెపి జాతీయ నాయకుడు మురళీధరరవుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింలు, నందు, రాము, నవీన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే మున్సిపల్ కార్మికుల మహాధర్నాలో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




రాజేంద్రనగర్,మార్చ్ 23(నేటి శుభోదయ):ప్రజలకు కష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని,ఒకప్పుడు కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించేవారే,ఇప్పుడు కష్టసమయంలో కమ్యూనిస్టుల మద్దతు కోరుతున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.రాష్ట్రంలో జి.హెచ్.ఏం.సి కార్పొరేషన్లతో పాటు మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, ఔట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని,వారికి కనీస వేతనం కింద ప్రతినెల రూ.26వేలు ఇవ్వడంతో పాటు పర్మినెంట్ కార్మికులకు నాలుగు డిఎలు చెల్లించి,పిఆర్సి వెంటనే ప్రకటించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద 'మున్సిపల్ కార్మికుల మహాధర్నా' నిర్వహించారు.ఈ ధర్నాకు మద్దతుగా కూనంనేని సాంబశివరావు పాల్గొని,ప్రసంగిస్తూ తాను ఈ ధర్నాకు ఎమ్మెల్యేగా రాలేదనీ,మీలో ఒక్కడిగా వచ్చాననీ అన్నారు.సుమారు 40 ఏళ్ల క్రితమే కొత్తగూడెంలో మున్సిపల్ కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.మున్సిపల్ పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్,ఔట్ ఉద్యోగులు సమానంగా పని చేస్తారనీ,వారికి వేలల్లో జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వాలు,వీరికి మాత్రం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.ఆరోగ్యాలను,ప్రాణాలను పణంగా పెట్టి వారి కంటే ఎక్కువగా కష్టపడుతున్న కార్మికులకు కనీస వేతనం లేకపోవడం దారుణమన్నారు.కొత్తగూడెం,పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్,సింగరేణి కార్మికులు,కూరగాయల విక్రేతలు,హమాలీలు,భవన నిర్మాణ కార్మికులు ఓటు వేయడం వలనే తాను ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పారు.ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం మేయర్ పీఠాన్ని సిపిఐ కైవసం చేసుకుందని,ఆటో డ్రైవర్ మేయర్ చేశామని తెలిపారు.అది కమ్యూనిస్టు పార్టీకి కార్మికులకు,పేదవాడికి ఉన్న అనుబంధం అని చెప్పుకొచ్చారు.మాకు అధికారం,పదవులే కావాలనుకుంటే,కమ్యూనిస్టు పార్టీలో ఎందుకు ఉంటాం.వేరే పార్టీలకు వెళ్లరాదా? అందరూ పదవులే కోరుకుంటే పేదవాడి గురించి మాట్లాడేది ఎవరు? ఎర్రజెండా ఎప్పటికీ మారదు.ఎర్రజెండా పుట్టిందే పేదవాడి కోసం.కాబట్టి ఎర్రజెండాను మనం కాపాడుకోవాలి.1920లో ఏఐటియుసి జెండా కార్మిక వర్గం కోసమే పుట్టింది.ఆ తర్వాత 1925లో కమ్యూనిస్టు పార్టీ పుట్టింది' అని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.మీ సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తానని,ముఖ్యమంత్రి రేవంత్,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.మీ వెంట ఎర్రజెండా ఎప్పటికీ ఉంటుందని,పోరాటాలు చేసి,హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.కార్మికులకు పోరాటాల సమయంలో కమ్యూనిస్టుల మద్దతు కావాలి కానీ,ఎన్నికల సమయంలో మాత్రం ఇతర పార్టీలకు ఓటు వేస్తున్నారనీ,అదే ఓటు సిపిఐకి వేసి మనల్ని మనం గెలిపించుకుంటే, రాజకీయ అధికారం మనకే దక్కుతుందని,అప్పుడు మన సమస్యలు మనమే పరిష్కరించుకోవచ్చు అని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సఫాయి పనులు ఆపేసి, సమ్మెకి వెళ్తామని హెచ్చరించారు. అలాగే 60 సంవత్సరాలు దాటిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు మరణించిన కార్మికునికి దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ.50 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజ్ మాట్లాడుతూ..సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు .ఏజెన్సీలను రద్దు చేసి,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్, ప్రధాన కార్యదర్శి కే ఏసురత్నం రాష్ట్ర కార్యదర్శులు, వనంపల్లి జైపాల్ రెడ్డి,కాంతారావు, హరినాథ్ రావు,ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఓమయ్య, విలాస్, పళ్ళ దేవేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, ధర్మరాజు, సారంగపాణి, బోట్ల బిక్షపతి, శ్రీనివాస్,టి ఆనంద్, చందు, వినయ్, చంద్రమోహన్, సురేష్, శ్రీకాంత్, రాయపూడి శ్రీను, కిషోర్, లడ్డు లాల్, జంగయ్య, సంజీవ, సంతోష, లక్ష్మి, అండాలు, కమల, ఎల్లమ్మ, మహేశ్వరి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వి.రాముడి యాదవ్ ఏకగ్రీవం




గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్,మార్చి 23(నేటి శుభోదయ):మున్సిపల్ కార్పొరేషన్ 123వ డివిజన్ లోని మాధవి నగర్ కమ్యూనిటీ హాలులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా వి.రాముడు యాదవ్ ను మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మళ్లీ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కూడా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాలనీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం,సంక్షేమ కార్యక్రమాల అమలులో ఈ కొత్త కార్యవర్గం కీలక పాత్ర పోషించనుంది.నూతన కార్యవర్గం వివరాలు..అధ్యక్షులు వి.రాముడు యాదవ్,ప్రధాన కార్యదర్శి ఇ. బాలేశ్వర్ రెడ్డి,చీఫ్ అడ్వైజర్.ఎస్.రామానందయ్య హెడ్మాస్టర్.అడ్వైజర్.జి. వెంకటేశ్వర రెడ్డి రిటైర్డ్ సిబిఐటి కాలేజ్,ఉపాధ్యక్షులు.పి శ్రీనివాస్,కుమ్మరి యాదయ్య ఎక్స్ సర్వీస్ మెన్.కోశాధికారిభ్మివారెడ్డి,సంయుక్త కార్యదర్శులు ఆర్ నారాయణ రాజు,డి. నరసింహ,కార్యనిర్వాహక కార్యదర్శులు బండారి మహేష్.ఏ చరణ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్. సి రాహుల్.జి చెన్నకేశవ.పి సత్యనారాయణ.నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ (121,122,123 డివిజన్స్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మాధవి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.రాముడు యాదవ్ మాట్లాడుతూ..తమపై నమ్మకం ఉంచి మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాలనీ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా మాధవి నగర్ సమగ్రఅభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మెరుగుదల కు ప్రాధాన్యత ఇస్తానని,త్రాగునీరు,డ్రైనేజీ రహదారులు,వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి



నిరంతరం కృషి చేస్తానని ప్రతి సమస్యను ప్రజలతో కలిసి చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.మాధవి నగర్ ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని అన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మాధవి నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.వారి నాయకత్వంలో మాధవి నగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, మార్చి-23 నేటి శుభోదయ : సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.....కార్యాలయాల్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్. యు.ఐ ఆధ్వర్యంలో 95 వ భగత్ సింగ్ వర్ధంతి

**యువత డ్రగ్స్ గంజాయి కు దూరం ఉండాలి**


**ఎండీ.తన్వీర్ అహ్మద్.ఎన్.ఎస్. యు.ఐ నాయకులు**



సదాశివపేట మార్చి 23 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ భగత్ సింగ్ రాజగురు సుగదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్.ఎస్. యు.ఐ నాయకులు ఏం డి. తన్వీర్ అహ్మద్ మాట్లాడుతూ భారతదేశంను తెల్ల దొరల చెర నుంచి విముక్తి కొరకు అనేక పోరాటాలు నిర్వహించి తెల్ల దొరల గుండెల్లో రైళ్ళను పరిగెత్తించిన పోరాట వీరుడు భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ఎక్కిన భగత్ సింగ్ రాజు గురు సుగదేవ్ లను ఆదర్శంగా తీసుకొని దేశాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి డ్రగ్స్ లకు యువత దూరంగా ఉండాలి డ్రగ్స్ పై పోరాటం చేయాల్సిన అవసరం ఉంది కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ మరియు గంజాయి పై ఉక్కు పాదంతో పనిచేస్తుంది దీనికి యువత సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ కార్యక్రమంలో అఖిల్ మోసేన్ ఉమాన్ రహమత్ సాజిద్ ముఖరం నదీమ్ శివచారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నవోదయ విద్యాలయాల విస్తరణ పరిస్థితి ఏంటి

**- పెద్దపల్లి, మంచిర్యాలపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలోని ప్రతి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని కేంద్రం ప్రకటించినప్పటికీ, తెలంగాణలో ఆ లక్ష్యం ఇంకా పూర్తిగా అమలు కాలేదని, కొత్త జిల్లాల్లో నవోదయాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ప్రతిపాదనలు ఉన్నాయా ఉంటే అవి ఏ దశలో ఉన్నాయో వివరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో సోమవారం ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి సమాధానం ఇస్తూ దేశవ్యాప్తంగా నవోదయాల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. - తెలంగాణలో పరిమిత విస్తరణ దేశంలో 689 జవహర్ విద్యాలయాలు ఉండగా తెలంగాణలో మాత్రం ఈ పథకం విస్తరణ పూర్తి కాలేదు. రాష్ట్రంలో 16 నవోదయ విద్యాలయాలు మాత్రమే మంజూరై, వాటిలో 15 ప్రస్తుతం పనిచేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, సిద్దిపేట తదితర జిల్లాల్లో ఇవి కొనసాగుతున్నాయి. అయినప్పటికీ మరికొన్ని జిల్లాలు ఇంకా ఈ అవకాశానికి దూరంగా ఉన్నాయి. - కొత్త నవోదయాల మంజూరుపై కేంద్ర మంత్రి స్పష్టత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు భూమి ఉచితంగా కేటాయించడం, తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి షరతులు నెరవేరితేనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రతిపాదనలు కూడా ఈ ప్రమాణాలపైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, మార్చి 23 నేటి శుభోదయప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో గల శ్రీ సాయి కృష్ణ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, హాల్ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా చర్యలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు పరీక్షా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు.పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేని వ్యక్తులను, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజావాణిలో 49 దరఖాస్తులు స్వీకరణ



సంగారెడ్డి, మార్చి 23 నేటి శుభోదయప్రతినిధి :ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి లో అందిన ప్రతి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 49 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వినిపించే ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



పెద్దపల్లి, మార్చి -23, నేటి శుభోదయ:ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు (మార్చి 24) ఉదయం 9:30 గంటలకు జిల్లా ఆసుపత్రి నుండి అమరచంద్ ఫంక్షన్ హాల్ పెద్దపల్లి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడుతుంది. అనంతరం అదే ఫంక్షన్ హాల్‌లో అవగాహన సమావేశం నిర్వహించబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....క్షయ వ్యాధి (టి.బి) గురించి జిల్లా సమాచారంలక్ష్యం: 2026 సంవత్సరానికి టి.బి వ్యాధిని నిర్మూలించడం టి.బి అనగా క్షయ వ్యాధి. ఇది మైకోబాక్టీరియం అనే సూక్ష్మ క్రిమి వలన వస్తుంది. టి.బి ఎలా వ్యాపిస్తుంది... టి.బి వ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు తుంపర్ల ద్వారా సమీపంలో ఉన్నవారికి వ్యాపిస్తుంది. టి.బి లక్షణాలు:రెండు వారాలకు మించిన దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం రాత్రిపూట చెమటలు పడటం బరువు తగ్గడం టి.బి నిర్ధారణ: పై లక్షణాలు ఉన్నవారికి: తెమడ పరీక్ష ఛాతి ఎక్స్-రే చేయడం ద్వారా టి.బి నిర్ధారిస్తారు. టి.బి రకాలు: సాధారణ టి.బి ముదిరిన టి.బి 1) సాధారణ టి.బి: మొదటిసారి టి.బి నిర్ధారణ అయినవారికి 6 నెలల చికిత్స అందిస్తారు. ఇంటెన్సివ్ ఫేజ్‌లో 2 నెలలు 4 రకాల మందులు కంటిన్యూయేషన్ ఫేజ్‌లో 4 నెలలు 3 రకాల మందులు చికిత్స పూర్తయ్యాక పరీక్షలు చేసి వ్యాధి పూర్తిగా నయం అయినట్లు నిర్ధారిస్తారు. 2) ముదిరిన టి.బి:గతంలో చికిత్స పూర్తిగా తీసుకోని వారిలో క్రిమి మందులకు ప్రతిరోధకంగా మారుతుంది. ఇలాంటి వారికి 1 నుండి 2 సంవత్సరాల పాటు 8 రకాల శక్తివంతమైన మందులతో చికిత్స అందించాలి. నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమం (7 డిసెంబర్ 2025 నుండి 17 మార్చి 2026 వరకు) హైరిస్క్ జనాభా లక్ష్యం: 1,64,790 నిర్వహించిన టి.బి పరీక్షలు: 1,52,741 తెమడ పరీక్షలు: 22,364 ఎక్స్-రే పరీక్షలు: 1,52,741 నిర్ధారిత టి.బి కేసులు: 1,421 క్షయ వ్యాధిపై ప్రజల అవగాహన పెంచుకొని క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరరు.

## భూదాన్ భూముల కేసులో మరో నలుగురు కీలక నిందుతులు అరెస్ట్


**టౌన్ ఏసీపీ రమణ మూర్తి**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై క్రైం నెంబర్ 101/2026, యు/ఎస్ 111 (1) (అఆ), 318(4) ఆర్/డబ్లూ 3(5) ఆఫ్ బిఎన్ఎస్ 2023 క్రింద గతంలో ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులో మరో నలుగురు కీలక నిందుతులైన కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణ చారి, చిప్పనపల్లి వీరయ్య, కుంజా కృష్ణయ్య ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఆయా కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఈ కేసు లో ప్రధాన నిందుతులైన పోలెబోయిన ముత్తయ్య, బల్లి శ్రీనివాస్, కొప్పెర వెంకన్న, కొట్టే బసు, సంపంగి వెంకటాచలం, లను మెజిస్ట్రేట్ అనుమతి తో పోలీస్ కస్టడీపై తీసుకొచ్చి విచారించిన అనంతరం సోమవారం తిరిగి జ్యుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదహారు (16) మంది నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, నిందుతుల అక్రమ అస్తులను గుర్తించి వాటిని చట్ట ప్రకారంగా స్వాధీనం పర్చుకొనుటకు ప్రక్రియ కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.

## వైద్యం పేరిట మోసం చేశారని కలెక్టర్ కు వినతి

**వైద్యుల నిర్లక్ష్యంతో తన ఆరోగ్యం దెబ్బతిన్నదని కన్నీరు**



వరంగల్ ప్రతినిధి : మార్చి 23 నేటి శుభోదయ:ఒక వృద్ధుడు తనకు జరిగిన అన్యాయాన్ని కలెక్టర్ కు వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు.హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజల విన్నతుల'(ప్రజావాణి) కార్యక్రమంలో ఒక్క వృద్ధుడు కలెక్టర్ తన జరిగిన ఘోర అన్యాయాన్ని వివరిస్తూ.వైద్యుల నిర్లక్ష్యం వల్ల తన ఆరోగ్యం దెబ్బతిన్నదని ఆయన ఆరోపించారు.నడుము నొప్పితో బాధపడుతున్న సదరు వృద్ధుడు చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లగా, వైద్యులు అది కిడ్నీ సమస్య అని చెప్పి ఆపరేషన్ చేశారు.ఇందుకోసం సుమారు రూ. 3.5 లక్షలు వసూలు చేశారు. ఆపరేషన్ తర్వాత ఆయన కోమాలోకి వెళ్లారు. అనంతరం నిమ్స్ (నిమ్స్) లో చికిత్స పొందగా, ఆపరేషన్ కారణంగా కిడ్నీలు దెబ్బతిన్నాయని తేలింది. స్థానికంగా ఈ విషయాన్ని దాచిపెట్టారని, అధికారుల చుట్టూ తిరిగినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయి చివరికి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. నాకు జరిగిన నష్టం ఏ ఒక్క వృద్ధులకు గాని జరగకూడదని,అలాగే న్యాయం చేయగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు


## ఈ-నామ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి , మార్చి - 23, నేటి శుభోదయ: ఈ-నామ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఈ-నామ్ 2.0 అమలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... దేశవ్యాప్తంగా రైతులకు పారదర్శకమైన పోటీ ధరలు అందించడానికి ఈ-నామ్ వ్యవస్థ అమలు చేస్తున్నామని, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కూడా ఈ-నామ్ ప్లాట్ఫారం ద్వారా వివిధ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఈ-నామ్ 1.0 నుంచి 2.0 కి మార్పిడి జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ-నామ్ 2.0 అమలు తప్పనిసరి అని , ఈ కొత్త వ్యవస్థ ద్వారా రైతులకు మరింత పారదర్శకంగా మెరుగైన పోటీ ధరలు లభిస్తాయని అన్నారు. రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావడానికి ముందు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ఎల్.ఓ.టి ఐడి పొందాలని సూచించారు. అలాగే కమిషన్ ఏజెంట్, ట్రేడర్లు కూడా ఈ-నామ్ 2.0 మార్పిడి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది, ట్రేడర్లు ,కమిషన్ ఏజెంట్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పులిగొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



వైరానేటి శుభోదయ :శ్రీ పులిగొండ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఛైర్మన్, పాలకమండలి పదవి ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ, మాజీఅధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు దేవస్థానం ఛైర్మన్, పాలకమండలి సభ్యులు పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఛైర్మెన్ ఈవూరి వెంకటేశ్వరరావు, పాలమండలి సభ్యుల కు అభినందనలు తెలిపినఅనంతరం నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ పులిగొండ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఛైర్మన్, పాలకమండలి సభ్యులు పదవి స్వీకారం చేయడం చాలా ఆనందాన్ని వ్యక్తం చేసినారు అనంతరం ఆలయ అభివృద్ధి, రోడ్లు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు... ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోళ్ళ గంగారావు, కాంగ్రెస్ కమిటీ వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, పొదిలి హరినాథ్, జిల్లా జనరల్ సెక్రటరీ దొడ్డ పుల్లయ్య, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మ రోశయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, గొల్లపూడి సర్పంచ్ మేదూరి రామారావు, పొట్టపల్లి శ్రీను, మిట్టపల్లి సతీశ్, షేక్ సైదా, సిపిఐ మండల కార్యదర్శి యమల గోపాలరావు, శీలం నాగిరెడ్డి, గొల్లపూడి కృష్ణారావు, జవ్వాజి నాగరాజు, నార్వనేని అశోక్, సర్పంచ్ మన్నెం హనుమంతరావు, తెళ్ళురి వీరయ్య, తదితర పాల్గొన్నారు...

## జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు ఆరోగ్య సేవల్లో కీలక ముందడుగు



సంగారెడ్డి, మార్చి 23 నేటి శుభోదయప్రతినిధి: సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. సోమవారం నుండి సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి హెచ్ సి ఎస్ ఎస్), రెండు ఏరియా ఆసుపత్రులు, మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్సిఎస్), ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి జి హెచ్), ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగుల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సంబంధిత సాఫ్ట్‌వేర్‌లో ప్రయోగాత్మకంగా నమోదుచేయడంప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇందిరానగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించ వచ్చని ఆమె తెలిపారు.నెట్‌వర్క్, టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ప్రగతిని సమీక్షిస్తూ, సమర్థవంతంగా అమలు చేపట్టాలని సూచించారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ద్వారా రోగుల ఆరోగ్య చరిత్ర, పరీక్షల వివరాలు, చికిత్స సమాచారం అన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత్ రావు,డాక్టర్ శశాంక్, మెడికల్ ఆఫీసర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి తరానికి స్ఫూర్తిని అందించిన నిజమైన దేశభక్తుడు భగత్ సింగ్

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.**



వైరా నేటి శుభోదయ:నేటి తరానికి స్ఫూర్తిని అందించిన నిజమైన దేశభక్తుడు భగత్ సింగ్ అని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సోమవారం భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడిపూడి భవనంలో జరిగిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నాటి భారత స్వాతంత్ర ఉద్యమంలో ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి బ్రిటిష్ పార్లమెంట్లో బాంబు వేసి భారత స్వాతంత్రం కోసం నవ యవ్వన వయస్సులో ఉరితాడుకు పెనవేసుకుపోయిన భగత్ సింగ్ జీవితం తరతరాలకు ఆదర్శం అని అన్నారు. నేడు అమెరికా సామ్రాజ్యవాదం అహంకారంతో ఇరాన్ పై దాడులు చేస్తుందని అన్నారు. ప్రపంచ సంపద, ఆయిల్ పై ఆధిపత్యం, అక్రమ సంపాదన కోసం ప్రపంచ దేశాలను ఆక్రమించుకొని ఆధిపత్యాన్ని చలాయించాలని అమెరికా యుద్ధాలు చేస్తున్నదని విమర్శించారు. అయినా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పక పోవడం దుర్మార్గమన్నారు. దీనిని భారత ప్రజలు, యువకులు, విద్యార్థులు, మహిళలు అర్థం చేసుకొని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధానాన్ని తీవ్రంగా ఖండించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంకర సుధాకర్, పట్టణ నాయకులు కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, హరి వెంకటేశ్వరావు, కామినేని రవి, మల్లెంపాటి రామారావు, పానుగంటి రాంబాబు, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జున్ రావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**ఛైర్మన్ శ్రీనివాస్ - వైస్ ఛైర్మన్ సహేందర్ రెడ్డి**



మంథని,మార్చి -23, నేటి శుభోదయ: మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , వైస్ ఛైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి చేతుల మీదుగా తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ పురస్కరించుకొని సోమవారం ఇంద్రప్రభ తెలుగు దినపత్రికను ఆవిష్కరించారు. పత్రిక యాజమాన్యంకు, పత్రిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నేటి సమాజంలో పత్రికలకు చాలా ప్రాముఖ్యత ఉన్నదాన్ని కొనియాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు, అధికారులకు వారిదిగా ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి తెలిసేలా వార్తలు ప్రచురించితే వాటికి తగిన పరిష్కారం చూపెడతారని ఈ సందర్భంగా వారు అన్నారు . ఇంద్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా సభ్యులు మహావాది సతీష్ కుమార్ , రామడుగు శ్రీనివాస్ , మాదాశి శ్రావణ్ కుమార్, ఎగోలపు సంతోష్ గౌడ్, మంథని లక్ష్మీరాజం, గోదావరిఖని ఇంద్రప్రభ రిపోర్టర్ రాజు , ఇంద్రప్రభ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేరాల రవీందర్ తదితరులు ఉన్నారు.

## స్పెషల్ డ్రై వర్కర్స్ ను జీవో నెంబర్ 14 లో చేర్చాలి

**శాసనసభ్యులు కూనంనేని కి ఏఐటీయూసీ వినతి**




వైరా నేటి శుభోదయ :వైరా మున్సిపాలిటీలో స్పెషల్ డ్రైవ్ లో పనిచేస్తున్న 50 మంది మున్సిపల్ కార్మికులను జీవో నెంబర్ 14లో చేర్చి వారికి కూడా సమాన వేతనం ఇవ్వాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి లు గాదె లక్ష్మీనారాయణ తోట రామాంజనేయులు లు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు విన్నవించారు. హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నాలో వైరా నుండి పాల్గొన్న మున్సిపల్ కార్మికులతో కలిసి వారు శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న స్పెషల్ డ్రైవ్ వర్కర్స్ సరైన వేతనాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవో నెంబర్ 14 లో ఉన్న వర్కర్లకు నెలకు 16 500 చెల్లిస్తుండగా వీరికి కేవలం 10,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. అదికాక నెలల వేతనాలు చెల్లించటం లేదన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ లాంటి సదుపాయాలు కూడా వీరికి లేవని కేవలం డైలీ వైస్ వర్కర్లుగా పని చేస్తున్నారని వారు ఈ సందర్భంగా వాపోయారు. వీరిని కూడా జీవో నెంబర్ 14 లో చేర్చి సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని పీఎఫ్ ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్లి ఏఐటీయూసీ లిఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నాకేరేకంటి కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాయపూడి శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి బోళ్ళ శ్రీనివాసరావు, కోశాధికారి గుండ్ల మహేష్ ,పిడియాల లక్ష్మయ్య, గొల్లమందల కృష్ణ, దాసరి నగేశ్ , రాయపూడి కన్నయ్య , ఇండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్**



వైరా నేటి శుభోదయ :ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీఅధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద ను కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా అధికార ప్రతినిధి పమ్మి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ నీ ప్రకటించిన దాంట్లో వైరా నుంచి నన్ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గా నియమించడం జరిగింది నాకు ఆ అవకాశాన్ని కల్పించిన స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతిసత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్స్ తినిపించి కృతజ్ఞతలు తెలిపినారు అని అన్నారు వారు నా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలిపినారు... మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, గొల్లపూడి కృష్ణారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వన్నవరపు కొండలు, షేక్ రహీమ్ (పండు), తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషోర్ తదితర గార్లు పాల్గొన్నారు...

## వైరా లయన్స్ క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా వై.బుచ్చి రామారావు

**లయన్స్ క్లబ్ కు పది వార్డులు**



వైరా నేటి శుభోదయ :వైరా రీజియన్ 6పరిధిలో వైరా లయన్స్ క్లబ్ కు 10 అవార్డు లభించాయి రీజియన్ పరిధిలో మొత్తం 13 లయన్స్ క్లబ్ ఉండగా వైరా లయన్స్ క్లబ్ గత ఏడాది జులై నుంచి ఫిబ్రవరి వరకు 275 సేవా కార్యక్రమం నిర్వహించి నందుకుగాను క్లబ్ లో ఉన్న సభ్యులందరి సహకారంతో ఉత్తమ అధ్యక్షులుగా వైబుచ్చి రామారావు అవార్డును అందుకున్నారు. వైరా లయన్స్ క్లబ్ పేదలకు నిత్యవసర సరుకులు విద్యార్థులకు ఆర్థిక సాయం ట్రై సైకిల్స్ కుట్టుమిషన్లు లక్ష మందికి పైగా కంటి పరీక్షలు క్యాలెండర్ ఈవెంట్స్ గురుకుల పాఠశాలలో పర్మినెంట్ ప్రాజెక్టుగా వాటర్ ప్లాంట్ కార్మియా కలెక్షన్ ఉచిత డయాబెటిస్ క్యాంపులు మోటివేషన్ క్లాసులు లు నిర్వహించారు రీజియన్ మీట్ లో ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ ఉత్తమ ఫోటో ఎగ్జిబిషన్ ఉత్తమ రిజిస్ట్రేషన్ ఉత్తమ డ్రస్సు అవార్డు కమిటెడ్ లయన్స్ అవార్డులను రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ చేతుల మీదుగా కల్లూరులో వి ఆర్ కె కన్వెన్షన్ లో ఆదివారం జరిగిన రీజియన్ మీట్ లో అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా వి జన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా మహిళా సెలబ్రేషన్ చైర్మన్ ఉంద్రు వరలక్ష్మి క్లబ్బు సెక్రటరీ చెరుకూరిశ్రీనివాసరావు నూకల ప్రసాదరావు నాళ్ళ నాగేశ్వరరావు సంగిశెట్టి వెంకటేశ్వర్లు రంగా రమేష్ పులి కృష్ణర్జునరావు వెన్నపూసల వీరారెడ్డి ఏపూరి రాజారావు చింతోజు సీత కన్యదారి హనుమాయమ్మ సుగ్గల మాధవి ఏడు నూతల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు




## ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

**ఉపాధి కూలీలకు 10 వారాల పెండింగ్ కూలి తక్షణమే ఇవ్వాలి**

**ఉపాధి హామీ కూలీల ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలి**

**ఈనెల 25 తేదీన చలో కలెక్టరేట్-- కరపత్రం విడుదల**

**సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట మార్చి 23 నేటి శుభోదయ ప్రతినిధి :గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఈ పథకాన్ని పోరాటాలతోకాపాడుకోవాలని, కూలీలకు నష్టం చేసే ఫోటో క్యాప్చర్ వెంటనే రద్దు చేయాలని. పెండింగ్ లో ఉన్న కూలీని తక్షణమే ఇవ్వాలని. ఈనెల 25 తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు ఈరోజు సదాశివపేట మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటన చేస్తూ ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కుట్రలు పెద్ద ఎత్తున చేస్తుందని అన్నారు ఉపాధి కూలీలకు ఫోటో క్యాప్చర్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వార వారం చెల్లించవలసిన కూలీ డబ్బులు ఆరువారాలైన డబ్బులు చెల్లించలేదని అన్నారు కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పని దినాలు పెంచుతున్నమని ప్రగల్బల్ పలుకుతుందని అన్నారు బడ్జెట్లో నిధులు తగ్గించి ఏరకంగా పని దినాలు పెంచుతారని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయింపు ఉండేదని. విబి జి రామ్ జి చట్టం తేవడంతో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధుల కేటాయింపు ఉండాలని రాష్ట్రాల మీద పెద్ద ఎత్తున భారం వేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కుట్రలోనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25 తేదీన సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నాగరి గారి ప్రీతమ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ విభాగం నాయకులు

వరంగల్ ప్రతినిధి : మార్చి 23 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుగాయి.ఆయనకు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు, అభిమానుల నుండి సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి. చైర్మన్‌గా ఆయన నాయకత్వ పటిమ, నిబద్ధతను అభినందిస్తూ పలువురు ప్రముఖులు సందేశాలు పంపారు. ఇందులో భాగంగా టీపీసీసీ సెల్ ఎస్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ఆధ్వర్యంలో బందెల రాజభద్రయ్య,పత్తి కుమార్,దబ్బెట రమేష్,అరూరి సాంబయ్య, నత్తి కొర్నెల్, మడికొండ శ్రీను,నాయకులతో వెళ్లి మల్కాజిగిరి చెంగిచెర్ల లో నాగరి గారి ప్రీతమ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీతమ్ నాగరిగరి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లో టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు.

బాల్యం మరియు విద్య:

ప్రీతమ్ నాగరిగరి 1985 మార్చి 23న, భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో ఉన్న మోత్కూర్ అనే గ్రామంలో జన్మించారు.



### రాజకీయ ఆరోహణ మరియు ప్రభావవంతమైన సహకారాలు

2000 నుండి 2002 వరకు, ప్రీతమ్ నాగరిగరి భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్ సి), లేదా కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యుఐ) లో భాగమయ్యారు. ఆ సమయంలో విద్యార్థులు తమ సమస్యలను అధిగమించడానికి సహాయం చేయాలని ఆయన కోరుకున్నారు. అప్పటినుండి తన రాజకీయ జీవితంలో 2024లో, ప్రీతమ్ నాగరిగరి యొక్క అసాధారణమైన పనితీరు మరియు అచంచలమైన అంకితభావానికి గుర్తింపుగా (ఐఎన్ సి)లో ఆయనకు గణనీయమైన పదోన్నతులు లభించాయి. ఆయన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు

### విధేయతకు దక్కిన ఫలితం

ప్రీతం రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీకి విధేయునిగా ఉన్నా రు. ఆయన కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం పోటీపడినా టికెట్ దక్కలేదు. 2021 జూనలో అడ్డగూడూరులో జరిగిన మరియమ్మ లాకప్‌డెత సంఘటనపై పోరాడారు. అప్పటి అసెంబ్లీలో కాంగ్రెస్ పక్షనేత భట్టి విక్రమార్కతో కలిసి బాధిత కుటుంబానికి తగిన ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించి, ఆ సంఘటనకు కారకులైన ఎస్‌ఐని, ఇద్దరు కానిస్టేబుళ్లను ఉద్యోగాల నుంచి తొలగించే వరకు వదల్లేదు. ఎంఏ ఎల్‌ఎల్‌బీ చేసిన ప్రీతం 2005నుంచి కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. 2019 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ ఏర్పాటు చేసిన ఎల్‌డీఎమ్మార్సీలో దేశవ్యాప్తంగా 50 ఎస్సీ రిజర్వ్‌డ్ పార్లమెంటు స్థానాలకు ఇనచార్జిగా పనిచేశారు. 2020 నుంచి టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మనగా, 2023 నుంచి ఏఐసీసీ సభ్యుడిగా ఉన్నారన వారు పేర్కొన్నారు.

# గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలను ఖండించండి

**పేద పిల్లలకు పౌష్టికాహారం దూరం చేయకండి**

**విద్యా, పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.**

**ప్రభుత్వ వైద్యను నిర్వీర్యం చేసే కుట్రను అర్థం చేసుకోవాలి.**

**ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల కార్యదర్శి బాణాల వెంకట్రావమ్మ.**

వైరా నేటి శుభోదయ.:ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తిని చదువుకునే పేద విద్యార్థులను శోభనం పెళ్లి కొడుకులతో పోలుస్తూ గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వైరా మండలం కమిటీ ఆధ్వర్యంలో వైరా మండలం విప్పలమడక గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఐద్వా విప్పలమడక గ్రామ అధ్యక్షురాలుగా సత్తెనపల్లి మాధవి, కార్యదర్శిగా ముత్తమాల కుమారి, ఉపాధ్యక్షురాలుగా మార్కాపురం కళావతి, సహాయ కార్యదర్శులుగా గరిడేపల్లి రామలక్ష్మి ముత్తమాల సంపూర్ణ, ముత్తమాల మాధవి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఇటీవల గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కూలీ పనులు చేసుకుంటూ అర్ధాకలితో జీవించే పేద కుటుంబాల పిల్లలు చదువు కుంటున్నారని, పేద విద్యార్థుల చదువులపై విషం చిమ్ముతూ మనువాద భావజాలాన్ని గరికపాటి నరసింహారావు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బడుల్లో మధ్యాహ్న భోజనమే ముఖ్యమైందని, భోజనంలో గుడ్డెట్టారా.. గాడిద గుడ్డెట్టారా.. అన్నం తినేవాడికి కోడిగుడ్డు పెట్టడం ఏంది? చదివితే చదువుకోవాలి? లేకపోతే వెళ్ళిపొమ్మని గరికపాటి వ్యాఖ్యానించడం వేనుక పేద విద్యార్థులు చదువులు మానేసి కుల వృత్తులు చేసుకోవాలె మనువాదుల ఆలోచన ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పిల్లలకు భోజనం పెట్టి, పుస్తకాలు ఇచ్చి, యూనిఫాం ఇచ్చి, ఇన్ని ఇస్తే వాడు చదువుతాడా..? శోభనం పెళ్లి కొడుకులా మంచమెక్కి కూర్చుంటాడు ! పేద విద్యార్థులకు ఇన్ని సౌకర్యాలా అంటూ గరికపాటి వ్యాఖ్యానించడం వెనుక ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులు చదువుకునే అవకాశం లేకుండా చేయాలనే ప్రయత్నం దాగి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్ధాకలితో జీవించే పేద పిల్లలు చదువుతున్నారని, నేడు పౌష్టికాహార లోపంతో ఎంతోమంది చిన్నారులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ప్రయోజనాల కోసం పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యా, పౌష్టికాహారాన్ని దూరం చేసే ఆలోచనలను మానుకోవాలని హితవు పలికారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ విద్యా, పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. గరికపాటి నరసింహారావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సుజాత, రుద్రాక్షుల ఉమ, గరిడేపల్లి తులిసమ్మ గరిడేపల్లి కావేరి, గరిడేపల్లి భారతి, గరిడేపల్లి రామలక్ష్మి, గరిడేపల్లి మాధవి, గరిడేపల్లి అలివేలు, గరిడేపల్లి ఝాన్సీ, గరిడేపల్లి రాంబాయి గరిడేపల్లి నాగమణి, గరిడేపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.




# 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం

**. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, మార్చి -23, నేటి శుభోదయ:ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాఫ్ కదలికల పై జిల్లా అధికారులు పక్కా నిఘా ఉంచాలని , కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావాలని, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన పక్షంలో దానికి సంబంధించిన వివరాలతో కూడిన రికార్డు మెయింటెన్ చేయాలని అన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం ఆశించిన పురోగతి సాధించ లేదని అన్నారు. ప్రతి కార్యాలయం సంబంధించి పెండింగ్ ఫైల్స్ డిస్పోజల్, వివరాలతో కూడిన రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో పాత కంప్యూటర్, సామాగ్రి పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. కోర్టు కేసుల మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన సి.సి.ఎం.ఎస్. సిస్టం ను అధికారులు వినియోగించాలని, సి.సి.ఎం.ఎస్ లో ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులను నమోదు చేయడంతో పాటు, సంబంధిత కేసులలో జరిగే పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ ఫీల్డ్ లెవెల్ ఇన్స్ పెక్షన్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గా నియమితులయ్యారని, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ ఎమ్మెల్యేల కంటే ప్రభుత్వ విప్ ముందు ఉంటారని, అభివృద్ధి పనులకు సంబంధించి శిలా ఫలకాలు ఏర్పాటు చేసే సమయంలో ఒక్కసారి రెవెన్యూ అధికారులతో ప్రోటోకాల్ ఫైనల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారికి సూచించారు. త్రాగునీటి సరఫరా మెరుగ్గా అందించేందుకు గ్రామాల్లో ఉన్న నీటి సరఫరా పథకాలు మరమ్మత్తు ప్రాధాన్యత ప్రకారం చేపట్టాలని అన్నారు. గ్రామాలలో చేపడుతున్న త్రాగునీటి సరఫరా పనులకు సంబంధించి ప్రచారం సరిగ్గా ఉండాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్ నిర్మాణం చేపడితే స్థానిక ఎమ్మెల్యే లేదా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి శంకుస్థాపన చేయాలని అన్నారు. 263 గ్రామ పంచాయతీలకు శాస్త్ర వేత్తలతో కూడిన 10 బృందాలు పర్యటించి పంట మార్పిడి విధానం, ఆధునిక సాగు పద్ధతులు, యూరియా వాడకం తగ్గింపు వంటి పలు అంశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా మార్చి నెలాఖరు నాటికి గురుకుల విద్యార్థులు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంప్ ఏర్పాటు చేసే సమయంలో ముందస్తుగానే ప్రచారం నిర్వహించే ప్రజలు ఆ క్యాంపు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్యశాఖ పరిధిలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా రామగుండం క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ పరిధిలో రైతులకు ఆఖరి తడి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చూడాలని అన్నారు.విద్యాశాఖ పరిధిలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో నిర్వహించే 99 రోజుల కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వివిధ పథకాల లబ్ధి వివరాలు గ్రామ సభ్యులలో చర్చ జరగాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర ప్రాంతంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ముగ్గు పోసే పనులు కూడా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ..

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**

**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



సంగారెడ్డి జిల్లా మార్చ్ 23 నేటి శుభోదయప్రతినిధి: ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మంథని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అమరవీరుల దినోత్సవం




మంథని, మార్చి-23, నేటి శుభోదయ:మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఐక్యుఏసి చరిత్ర విభాగం ఆధ్వర్యంలో స్వాతంత్ర ఉద్యమంలో అమరులైన భగత్ సింగ్ , రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు గణనీయమైన నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల యొక్క దేశభక్తి, త్యాగాలను కొనియాడారు. చరిత్ర అధ్యాపకులు సతీష్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో భగత్ సింగ్ ముఖ్యమైన వారిని చంద్రశేఖర్ ఆజాద్ తో కలిసి హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ ను స్థాపించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విప్లవ పంథా లో ఉద్యమాన్ని సాగించారని, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ఇచ్చారని ఇతన్ని బ్రిటిష్ వారు లాహోర్ కుట్ర కేసులో నిందితుడిగా ప్రకటించి 1931 మార్చి 23న భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఉరి తీశారని వీరి మరణంతో దేశంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిందని వీరి త్యాగాలతో భారతావని స్వేచ్ఛ వాయువులను పీల్చినదని వీరి యొక్క ఆశయాలను సాధించడంలో ప్రతి ఒక్క భారతీయుడు ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఏసి కో ఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘోర ప్రమాదం

## లారీల మధ్య నలిగిన కారు.. ఐదుగురు యువకులు సేఫ్!

**మృత్యువును జయించిన ఐదుగురు: నుజ్జునుజ్జైన కారు..**

**ప్రాణాలతో బయటపడ్డ యువత**

**మృత్యుపాశాలుగా మారుతున్న రోడ్డు మరమ్మతులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 23:కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై సోమవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. ఐఓసీ పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఒక కారు రెండు లారీల మధ్య చిక్కుకుని పూర్తిగా నుజ్జునుజ్జయింది. అయితే, కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు యువకులు ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకోవడం గమనార్హం.హైవేపై జరుగుతున్న రోడ్డు మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతోంది. ఈ క్రమంలో ఒక లారీ వెనుక కారు నిలిచి ఉంది. అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన మరో టిప్పర్ ఆగి ఉన్న కారును బలంగా ఢీకొట్టింది.ముందున్న లారీ, వెనుక నుంచి వచ్చిన టిప్పర్ మధ్య కారు చిక్కుకుపోవడంతో అది ఇనుప ముక్కలా మారిపోయింది. కారు పరిస్థితి చూసిన స్థానికులు లోపల ఉన్న వారు బతికే అవకాశం లేదని భావించారు. కానీ, అదృష్టవశాత్తు కారులోని ఐదుగురు స్వల్ప గాయాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.గత కొంతకాలంగా హైవేపై సాగుతున్న మరమ్మతుల వల్ల నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. వేగ నియంత్రణ లేకపోవడం, ట్రాఫిక్ ఉన్న చోట అప్రమత్తంగా లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయి. రోడ్డు పనులు జరుగుతున్న చోట తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే కొత్తూరు సీఐ నర్సయ్య ఘటనా స్థలానికి చేరుకొని, క్రేన్ సహాయంతో నుజ్జైన కారును, లారీలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్న యువకుడిని ఆదుకోవాలి

**- దాతల సాయం కోసం తల్లి వేడుకోలు**



ఖమ్మం, తల్లాడ, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి మహేష్(24) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ముత్తగూడెం వద్ద ఒక్కసారిగా కుక్క రావడంతో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుండి కిందపడి పోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. తల ముందు భాగం కంటిపైన, వెనుక తల పగిలి పోవడంతో మెదడులోకి రక్తం చేరి ప్లాట్ కావడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆ యువకుడుని ఖమ్మం మమత ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇప్పటికే సుమారు లక్ష రూపాయలకు పైగా అప్పులు తీసుకొచ్చి వైద్య సేవలు అందిస్తున్నారు. తండ్రి ఇటీవల మరణించడంతో తల్లి మాత్రమే కుమారుడి బాగోగులు, వైద్య ఖర్చులు అప్పులు తీసుకొచ్చి పెడుతుంది. ప్రమాదం జరిగి మూడు రోజులు కావస్తున్న నేటికీ కూడా యువకుడులో చలనం లేకుండా పోయింది. రోజుకి వేలాది రూపాయలు వైద్య ఖర్చులు అవుతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా ఉండాల్సిన యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆ తల్లి రోధిస్తున్న తీరు వర్ణనాతీతంగా ఉంది. మెరుగైన వైద్యం అందిస్తే యువకుడు కోలుకునే అవకాశం ఉందని డాక్టర్లు తెలియజేశారు. సహృదయం కలిగిన దాతలు, స్నేహితులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆ యువకుడు ప్రాణాలు కాపాడి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ తల్లి వేడుకుంటుంది. సాయం చేయాల్సిన దాతలు 98660 29654, 9908460315 నెంబర్లకు ఫోన్ పే లేదా గూగుల్ పే చేసి ఆదుకోవాలని తల్లి యశోద విజ్ఞప్తి చేస్తోంది.

## వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



నేటి శుభోదయ:మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను సోమవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 2,16,980( రెండు లక్షల పదహారు వేల తొమ్మిదివందల ఎనబై రూపాయలు మాత్రమే) 40 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి ,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు



సానాధి శంకర్ ,హేమంత్ కుమార్, ,అనిత ,భక్తులు రత్నమాల ,రత్న కుమారి, గాంధీ, కొండ లలిత,కామేశ్వర రావు ,సుబ్బారావు, టి మధుసూదన్ రావు, సూర్యకుమారి, రాజేశ్వరి, వాసంతి, రమేష్, కె వి ఎస్ ప్రసాద్ ,నాగేశ్వర రావు సరళ, పద్మంజలి,కల్యాణి,హర్షిత,,తదితర భక్తులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల కోసం చలో అసెంబ్లీ ముట్టడి

**చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి: అసెంబ్లీ ముట్టడికి లంబాడి సమాజం సిద్ధం"**

**"హక్కుల కోసం మార్చి 25న చలో అసెంబ్లీతో ప్రభుత్వానికి గిరిజనుల గట్టి హెచ్చరిక"**

**"ఎల్.హెచ్.పి.ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 23 :రాష్ట్రంలో లంబాడి సమాజ హక్కుల సాధన కోసం ఉద్యమం మరింత ఉధృతం కానుంది. ఈ నెల 25వ తేదీన "చలో అసెంబ్లీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. సమితి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమం పేరుతో హామీలు ఇస్తున్న ప్రభుత్వం, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా చేవెళ్ల డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ, ఈ అంశాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. అదేవిధంగా తండాలను గిరిజన రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించకపోవడం గిరిజనుల అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని విమర్శించారు.లంబాడి సమాజానికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని, కనీసం క్యాబినెట్‌లో ఒక మంత్రి పదవి కూడా కేటాయించకపోవడం అన్యాయమని లక్ష్మణ్ నాయక్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి, గిరిజనుల సమస్యలను పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.అదేవిధంగా, ఈనెల 25న నిర్వహించనున్న "చలో అసెంబ్లీ" ముట్టడి కార్యక్రమానికి గిరిజన ఉద్యోగులు, యువతతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక వర్గం పోరాటం కాకుండా, గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం జరుగుతున్న సమగ్ర ఉద్యమమని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లంబాడి సమాజం మొత్తం ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అభయ హస్తం మేనిపెస్టో పేరుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మోసం చేశారు

**శాసన మండలిలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాజీ సర్పంచులకు,ఎంపీటీసి లకు,జడ్పీటిసిలకు పెన్షన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి వార్డు మెంబెర్లకు గౌరవ వేతనం 1500 ఎప్పడిలోగా అమలు చేస్తారు కరోబార్లను జూనియర్ సెక్రెటరీలుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలి పంచాయతీ సిబ్బందికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికలు ఎప్పటిలోగ నిర్వహిస్తారు ఉంటాయా ఉండవ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాట్లాడిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనం,పెన్షన్ల పంచాయతీ వ్యవస్థ గురించి శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన గళాన్ని వినిపించారు.తెలంగాణ బడ్జెట్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 23 :2023 అసెంబ్లీ ఎన్నికలలో అభయ హస్తం పేరుతో మేనిఫెస్టోలో సమావేశాల సందర్భంగా శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు 1500 గౌరవ వేతనం,సర్పంచులకు,ఎంపిటిసిలకు 6500 నుండి మరియు జడ్పిటిసిలకు ఎంపిపిలకు 13000 నుండి గౌరవ వేతనం పెంచుతామని,అంతేకాకుండా మాజీ సర్పంచులకు,ఎంపిటిసిలకు జడ్పిటిసిలకు పెన్షన్ కూడా అందిస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో 2023లో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వానికి శాసనసభలో గుర్తు చేశారు ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే గ్రామ పంచాయతీ కరోబార్లను జూనియర్ సెక్రెటరీలుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని,పంచాయతీ సిబ్బందికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వేతనం చెల్లించాలని తెలిపారు.ఈ సందర్భంగా మేనిఫెస్టోలో 25వ పేజీలో పొందుపరిచిన హామీలను తప్పకుండా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని దానికి అనుగుణంగానే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో తెలియజేయాలని స్థానిక ప్రజాప్రతిన తరపున ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాసన మండలిలో మండలిలో సంబంధిత మంత్రిని కోరడమైనది.

## జర్నలిస్టులు చలో హైదరాబాద్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రభుత్వ వివక్షకు నిరసనగా 25 న జర్నలిస్టుల "చలో హైదరాబాద్",

జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వ వివక్షకు నిరసనగా 25 వ తేదీన జర్నలిస్టుల 'చలో హైదరాబాద్' పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ నెల 25 వ తేదీన ఉదయం 11:00 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 'చలో హైదరాబాద్, ఐ అండ్ పీఆర్ ఆఫీస్' నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యం, వివక్షాపూరిత వైఖరికి నిరసనగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో పాత్రికేయ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల చూపుతున్న తీవ్ర వివక్షకు ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టమైన సాక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. బడ్జెట్‌లో పాత్రికేయుల సంక్షేమం గురించి, వారి శ్రేయస్సు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దిగ్భ్రాంతికరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, పాత్రికేయులకు కనీస కొత్త అక్రిడిటేషన్ కార్డులు లేదా ఆరోగ్య కార్డులు కూడా జారీ చేయడంలో విఫలమైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాత్రికేయులకు గృహ స్థలాల కేటాయింపుపై అసలు చర్చ జరగడం లేదని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఈ స్థలాలను అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీకి ఇంకా పాలక మండలిని ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన విమర్శించారు. అనేక ఇతర రాష్ట్రాల్లో పదవీ విరమణ చేసిన పాత్రికేయులు పింఛన్లు పొందుతుండగా అది చూసి కూడా మన పాలకులు మన రాష్ట్రంలో ఉన్న విలేకరులపై సవితి తల్లి ప్రేమ కురిపిస్తున్నారు.

## అమరవీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నివాళులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీరామ్ కాలనీలో..1931 మార్చి 23న బ్రిటిష్ అధికారులు ఉరితీసిన అమరవీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తన సహచరులైన సుఖదేవ్ థాపర్ మరియు శివరాం రాజగురు తో కలిసి,కేవలం 23 ఏళ్ల వయసులోనే లాహోర్ జైలులోఆయన ఉరితీయబడ్డారు.ఈ రోజును 'అమరవీరుల దినోత్సవం' (అమరవీరుల దినోత్సవం)గా దేశవ్యాప్తంగా పాటిస్తూ,వారి త్యాగాలను స్మరించుకుంటున్నారు.భగత్ సింగ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు భారత యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు ఎస్.శాంత్ కుమార్ మాట్లాడుతూ,అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని,వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో రాకేష్ మృతి

**రాకేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి**

**మృతిని తల్లికి ఉద్యోగం కల్పించాలి**



వరంగల్ ప్రతినిధి : మార్చి 23 నేటి శుభోదయ :ఫాతిమా ఐటిఐ ప్రైవేట్ లెక్చరర్ అండ్ టెక్నీషియన్ పర్రె పాటి రాకేష్ అంతిమయాత్ర ఘనంగా సోమవారం సిద్ధార్థ నగర్ లో జరిగింది, కాజీపేట మండలం సిద్ధార్థ నగర్ కు చెందిన పర్రెపాటి రాకేష్ ఆదివారం తెల్లవారుజామున ఆత్మకూరు మండలం కటాక్షపురం చెరువు వద్ద రోడ్డుప్రమాదంలో మరణించిన రాకేష్ ఫాతిమా ఐటిఐ కాలేజీ లో గత 8 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు విద్యార్థుల పట్ల రాకేష్ సోదర భావంగా ఆప్యాయతగా మిలిగేవాడు రాకేష్ మరణ వార్త విన్న ఐటిఐ సిబ్బంది క్యాథలిక్ సిస్టర్స్ ఐటిఐ విద్యార్థులు అంతిమ చివరి యాత్ర వరకు పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు..రాకేష్ తండ్రి ఇటివలే మరణించాడు తండ్రి మరణాంతరం తర్వాత ఇంటికి ఒక్కగాను ఒక్క కొడుకు లేకపోవడంతో తల్లి పరపాటి వినోద శోకసముద్రంలో మునిగిపోయింది, ఆమె యొక్క కన్నీటి పర్యంతం పలువురిని దుఃఖ సముద్రంలో ముంచేసింది. కొడుకు మరణ వార్త వినిన వెంటనే స్పృహలోకి కోల్పోయింది,దిక్కులేని స్థితిలో నన్ను ఒంటరిగా చేసి పోయావా కొడకా..అని ఆమె ఆమె కన్నీటితో వీడ్కోలు పరికింది. ఆయన శివయాత్రలో విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, స్నేహితులు బంధుమిత్రులు అంతిమ,చివరి యాత్ర వరకు కన్నీటి పర్యంతమయ్యారు.

**రాకేష్ తల్లికి ఉద్యోగం కల్పించాలి**

వినోద కు ఇందిరమ్మ ఇల్లు మరియు ఆర్థిక సహాయం అందించాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రేంసాగర్ కు,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి,సిద్ధార్థ నగర్ బాబు కేంపు, సామాజిక సేవ నాయకులు,కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ మల్లమారి రమేష్,కుమ్మరి, సంపత్,మల్లమారి లింగమూర్తి,కుమ్మరి సాంబయ్య,వివిధ సంఘాల పెద్దలు కోరుతున్నాను.

# మొక్కజొన్న దేశంలో మూడవ అతిపెద్ద వాణిజ్య పంట

**ముఖ్యఅతిథి డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ నార్మ్.**

**డాక్టర్ హెచ్ జెడ్ డైరెక్టర్ ఐఐఎంఆర్**

**డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ సక్సేనా**

**భారతదేశంలో మొక్కజొన్న అత్యధిక ప్రాముఖ్యత గల పంట**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 23:మొక్కజొన్న భారతదేశంలో అత్యంత బహుముఖ ప్రయోజనాలు కలిగిన పంటలలో ఒకటి. ఇది దేశంలో మూడవ అతిపెద్ద ధాన్య పంటగా, 12 మిలియన్ హెక్టార్లకు పైగా సాగు చేయబడుతోంది. ఇది పశువుల మేత, పశుగ్రాసం, ఆహారం, ఇంధనం పారిశ్రామిక అవసరాల కోసం విస్తృతంగా ఉపయోగించబడుతోంది. ప్రస్తుతం భారతదేశంలో మొక్కజొన్న వినియోగం ఈ విధంగా ఉంది: పశువుల మేత (5860%), బయోఫ్యూయెల్ (23%), స్టార్చ్ (12%), ఆహారం (56%) మరియు ఎగుమతులు (1.3%).పారిశ్రామిక వినియోగం (90% కంటే ఎక్కువ) కారణంగా, గత ఐదు సంవత్సరాల్లో మొక్కజొన్న ఉత్పత్తి సంవత్సరానికి సుమారు 6% వృద్ధి రేటుతో పెరిగి, 202425 నాటికి 43.41 మిలియన్ టన్నులకు చేరుకుంది. ముఖ్యంగా, దేశంలో ధాన్యాల నుండి ఉత్పత్తి అయ్యే బయోఎథనాల్‌లో సగం భాగం మొక్కజొన్న నుంచే వస్తోంది. సగటు దిగుబడి సుమారు 3.6 టన్నులు/హెక్టారు ఉండటంతో, ఇది అత్యధిక దిగుబడి సామర్థ్యం కలిగిన ధాన్యాలలో ఒకటి. 2030 నాటికి సుమారు 70 మిలియన్ టన్నుల డిమాండ్‌ను తీర్చడానికి ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడం అత్యవసరం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి విభిన్న జర్మ్‌ప్లాజం కీలక పాత్ర పోషిస్తుంది.ప్రతి రెండేళ్లకు ఒకసారి, ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఏ ఐ సి ఆర్ పిఅన్ మైజ్‌కు చెందిన 4050 మంది ప్రతిష్టాత్మక శాస్త్రవేత్తలు హైదరాబాద్‌లోని ఐ సి ఏ ఆర్ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైజ్ రీసెర్చ్ ఐ ఐ ఎం ఆర్ వింటర్ నర్సరీ సెంటర్‌లో నిర్వహించే మైజ్ జర్మ్‌ప్లాజం ఫీల్డ్ డేలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం జర్మ్‌ప్లాజం ఎంపిక మూల్యాంకనానికి ఒక ముఖ్య వేదికగా ఉంటుంది. ఈ సంవత్సరం మైజ్ జర్మ్‌ప్లాజం ఫీల్డ్ డే 23 మార్చి 2026న నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం జన్యు వైవిధ్యం, ఆవిష్కరణలు మొక్కజొన్న పరిశోధనలో పురోగతిని ప్రతిబింబిస్తుంది.లూధియానా డైరెక్టర్ డా. హెచ్. ఎస్. జాట్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, పశువుల మేత, పశుగ్రాసం, ఇంధనం పరిశ్రమలలో మొక్కజొన్న పాత్ర రైతుల అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించారు.గ్లోబల్ మైజ్ డైరెక్టర్ డా. ఆశిష్ సక్సేనా గ్లోబల్ నైట్రోజన్ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని నైట్రోజన్ వినియోగ సామర్థ్యం అధికంగా ఉన్న మొక్కజొన్న రకాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఎరువులపై ఆధారాన్ని తగ్గించడానికి స్థిరమైన వ్యవసాయాన్ని సాధించడానికి ఇది కీలకమని ఆయన పేర్కొన్నారు. అలాగే, జీనోమ్ ఎడిటింగ్ జీనోమిక్ సెలెక్షన్ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా అధిక దిగుబడి వాతావరణ మార్పులకు అనుకూలమైన రకాలను అభివృద్ధి చేయాలని సూచించారు.ఇండియా కంట్రీ హెడ్ డా. మహేష్ గాథాలా మెరుగైన పంట నిర్వహణ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. సంరక్షణ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటం, వనరుల వినియోగం సమర్థవంతం కావడం మరియు స్థిరమైన వ్యవసాయం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రైవేట్ రంగం, అంతర్జాతీయ సంస్థలు మరియు జాతీయ పరిశోధనా సంస్థల మధ్య సహకారం పెంపొందించాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు.డైరెక్టర్ డా. గోపాల్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ సి ఏ ఆర్-ఐ ఐఎం ఆర్ ను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు పంట అభివృద్ధికి మాత్రమే కాకుండా శాస్త్రవేత్తల మధ్య ఆలోచనల మార్పిడికి కూడా దోహదపడతాయని తెలిపారు.ఫీల్డ్ డే అనంతరం, ఐ సి ఏ ఆర్ -ఐ ఐ ఎన్ ఆర్ కు చెందిన డా. భూపేందర్ ఐసిఏఆర్ -ఎన్ బి పిజిఆర్,న్యూ ఢిల్లీకి చెందిన డా. జ్యోతి కుమారి వరుసగా మైజ్ హైబ్రిడ్ అభివృద్ధి లక్షణాలకు అనుగుణమైన జర్మ్‌ప్లాజం గురించి వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఐ సి ఏ ఆర్-ఐఐ



ఎంఆర్,హైదరాబాద్ వింటర్ నర్సరీ సెంటర్ ఇన్‌చార్జ్ డా. ఎన్. సునీల్ సమన్వయం చేయగా, యతీష్ సుస్మిత వంటి శాస్త్రవేత్తలు సహకరించారు. చిమ్మాట్ సీఐఎంఎంవైటి, హైదరాబాద్‌కు చెందిన డా. పి. హెచ్. జైదీ ఏ ఆర్ ఐ డైరెక్టర్ డా. చంద్ర మోహన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం

### ఈ కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు



వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండలం తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ,ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు మరియు కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసే కుట్రలో భాగంగా ఈరోజు తెల్లవారుజామున నుంచే చిన్నంబావి మండల వ్యాప్తంగా బీజేపీ నాయకుల ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బిజెపి పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం జరిగింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత 6 గ్యారంటీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ ను నిలదీద్దాం మన హక్కులను సాధించుకుందాం. జై బిజెపి, జై నరేంద్ర మోడీ, జై రామచంద్రరావు, జై ఎల్లేని సుధాకర్ రావు, అంటూ నినాదాలు చేశారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. పోలీసులు అప్రజాశ్వినిక పద్ధతిలో అరెస్టులు చేస్తున్నారని సందర్భంగా విమర్శించారు. అరెస్ట్ అయిన వారు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, ప్రధాన కార్యదర్శి సంపత్, గణేష్ రెడ్డి, మేకల చెన్నయ్య యాదవ్, సాయి ప్రణీత్, తదితరులను చిన్నంబావి మండల పోలీసులు అరెస్టు చేశారు.

## మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కటికల శేఖర్ యాదవ్

### -సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్త!

### -తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చి :23)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు కార్యవర్గాన్ని సమిష్టి ఆమోదంతో ఎన్నుకున్నారని సంఘం అధ్యక్షుడు సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తెలిపారు.సోమవారం తలకొండపల్లిలో జరిగిన సర్పంచుల సమావేశంలో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ అధ్యక్షులుగా,గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్,హర్యానాయక్ తండ సర్పంచ్ కొర్రు శిరీష కృష్ణ, కడారి రామకృష్ణ యాదవ్ ఉపాధ్యక్షులుగా సర్పంచ్‌ల సంఘం కార్యవర్గానికి ప్రధాన కార్యదర్శిగా గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ ఇమ్మడి మహేష్, సభావాత్ రమేష్ నాయక్,కానుగుల అనిత మల్లేష్,కమిటీ గౌరవ అధ్యక్షులుగా చుక్కాపూర్ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం,కోశాధికారిగా మాదాయ పల్లి గ్రామ సర్పంచ్ గుళ్ల సుధాకర్,కార్యవర్గ సభ్యులుగా పశువుల మల్లేష్, చింతల రమేష్,కేతావత్ కళ్యాణ్,బుజ్జూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శేఖర్ యాదవ్ వెల్లడించారు.ఈ సమావేశంలో శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని గ్రామాల అభివృద్ధికి పాటు పడతానని ఆయన పేర్కొన్నారు.మండలంలోని 32 మంది సర్పంచులకు గాను 23 మంది సర్పంచులు హాజరయ్యారని సాయినాథ్ తెలిపారు.అనంతరం..వివిధ గ్రామాల సర్పంచులు పలువురు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అరెస్టులు సరికాదు ఉద్యమాలు ఆగవు

### : బీజేపీ నేత కర్రెడ్ల నరేందర్ రెడ్డి .




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి23:)భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.అర్ధరాత్రి అరెస్టులు చేయడం సరికాదని హెచ్చరించిన ఆయన, ప్రజల కోసం తమ పోరాటాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రైతుబంధు అమలులో నిర్లక్ష్యం, కళ్యాణ లక్ష్మి పథకం క్షీణత, ప్రకటించిన ఆరు గ్యారంటీలను మరిచిపోయి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.ప్రజలకు న్యాయం జరిగే వరకు,ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే వరకు తమ ఉద్యమాలు కొనసాగుతాయని కర్రెడ్ల నరేందర్ రెడ్డి హెచ్చరించారు.

## ఉరికొయ్యను చిరునవ్వుతో ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్

### అశ్వారావుపేటలో ఘనంగా వర్ధంతి వేడుకలు




అశ్వారావుపేట మార్చి 23 (నేటి శుభోదయ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంఅశ్వారావుపేట: భారత స్వాతంత్ర్య సంగ్రామచరిత్రలో తనరక్తాన్ని ధార పోసి23 ఏళ్ల చిన్న ప్రాయంలోనే "ఇంక్విలాబ్ జిందాబాద్" అంటూ ఉరికొయ్యను చిరునవ్వుతో ము ద్దాడిన విప్లవ కిశోరం షహీద్ భగ త్ సింగ్ వర్ధంతి వేడుకలు అశ్వారా వుపేటలో ఘనంగా జరిగాయి. సో మవారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యాలయంలో ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) ఆ ధ్వర్యంలో భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా జరిగిన జ నరల్ బాడీ సమావేశంలో ప్రగతిశీ ల యువజన సంఘం పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి కావడిగుండ్ల సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, పి వై ఎల్ మండల కార్యదర్శి కుంజా అ ర్జున్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం విప్లవకారుడు మాత్రమే కా దని, ఆయన గొప్ప మేధావి మరి యు సామాజిక సిద్ధాంతకర్త అని కొనియాడారు. జైలు గోడల మధ్య ఉండి కూడా వందలాది పుస్తకాలు చదివి జ్ఞానమే ఆయుధం అని చా టిన భగత్ సింగ్, నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. నాడు తెల్లదొరల పాలనకు వ్యతిరే కంగా పోరాడితే, నేడు కార్పొరేట్ శక్తుల దోపిడీపై యువత గళం వి ప్పాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వారు తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతి రేకంగా అసెంబ్లీలో బాంబులు వేసి, భయపడకుండా లొంగిపోయి కోర్టు ద్వారా తన వాదనను ప్రపంచానికి వినిపించిన ధైర్యశాలి భగత్ సింగ్ అని గుర్తుచేశారు. దేశభక్తి అంటే కే వలం జెండా పట్టుకోవడం కాదు, స మాజంలోని పేదరికం, వివక్ష మరి యు అవినీతిపై పోరాడటమే అస లైన స్వాతంత్ర్యమని వారు స్పష్టం చేశారు. చివరి నిమిషం వరకు లెని న్ జీవిత చరిత్రనుచదువుతూ ఒక విప్లవకారుడు మరో విప్లవకారుడి తో మాట్లాడుతున్నాడు అని జైల ర్‌తో అన్న భగత్ సింగ్ మాటలు నే టికీ రోమాంచితం కలిగిస్తాయని నాయకులు అన్నారు. ఆయన ఆశ యాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కంగా ల కల్లయ్య, మండల కార్యదర్శి వా సం బుచ్చిరాజు, కంగాల కన్నయ్య, సోడెం ముత్యాలు, మద్దులమడ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ శ్యామల సావిత్రి, ప్రగతిశీల యు వజన సంఘం నాయకులు తెల్లం సత్యం, జోడె సుధాకర్, మడివి వెంకటరావు, సోయం కామరాజు, కొడిమి రాజు, మోసం సుబ్బారా వు, శ్యామల సీతయ్య కార్యకర్తలు మరియు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యుద్ధానికి బ్రేక్ - ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని ట్రంప్ ఆదేశం

### - ఇరాన్ ప్రతిఘటన

### ప్రపంచ ప్రజల ఆగ్రహం

### - అమెరికా ఇజ్రాయిల్ లొంగుబాటు

అమెరికా, నేటి శుభోదయ :::అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న యుద్ధానికి నిలిపివేయాలని'డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్'ను ఆదేశించినట్లు ట్రంప్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న శత్రుత్వానికి పూర్తిస్థాయిలో ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా ఇరాన్ మధ్య లోతైన, నిర్మాణాత్మకమైన చర్చలు జరిగాయని , ఇంకా ఈ వారం పొడవునా కొనసాగుతాయని ట్రంప్ ప్రకటించాడు. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్‌పై ప్రత్యక్ష దాడికి దిగుతామని గర్జించిన అమెరికా, హఠాత్తుగా తన నిర్ణయాన్ని మార్చుకుని చర్చల బాట పట్టడం వెనుక కేవలం "దౌత్యం" మాత్రమే లేదు. దీని వెనుక ఇరాన్ ప్రదర్శించిన అసాధారణ తెగువతో పాటు, ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు ఎదురైన తీవ్ర వ్యతిరేకత ప్రధాన పాత్ర పోషించాయి. ఇరాన్ తన అత్యున్నత నాయకత్వాన్ని కోల్పోయినా, ఆర్థికంగా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నా ఏమాత్రం బెదరలేదు. ఇజ్రాయెల్‌తో పాటు అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై నిరంతరాయంగా దాడులు చేస్తూ, తన ఆత్మరక్షణ కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని




ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ "మడమ తిప్పని" పోరాట పటిమ అమెరికా యుద్ధ తంత్రాన్ని ఆత్మరక్షణలో పడేసింది. అమెరికా తన సైనిక శక్తిని ఉపయోగించి ఇరాన్‌ను అణచి వేయాలని చూసిన వేళ, ప్రపంచవ్యాప్తంగా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సొంత దేశ ప్రజలే మరో అనవసర యుద్ధానికి నిధులు ఖర్చు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధం వల్ల పెరిగిన చమురు ధరలు, ద్రవ్యోల్బణం సామాన్యుడి నడ్డి విరిచాయి. ఇది అమెరికాను "ప్రపంచ శాంతికి విఘాతకారి"గా చిత్రీకరించింది.గతంలో యుద్ధాల సమయంలో అమెరికా వెనుక నిలిచిన యూరప్, ఇతర మిత్రదేశాలు ఈసారి మద్దతు ఇవ్వడానికి నిరాకరించడం గమనార్హం. యుద్ధం వల్ల కలిగే ఆర్థిక వినాశనాన్ని ఊహించిన మిత్రదేశాలు, అమెరికా దూకుడును సమర్థించలేదు. తగినంత మద్దతు లేకపోవడం వల్ల అమెరికా అంతర్జాతీయ వేదికపై ఒంటరిగా మిగిలిపోయింది.అమెరికా ప్రస్తుతానికి తగ్గినా, దానిని పూర్తిగా నమ్మడానికి వీల్లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చరిత్రను పరిశీలిస్తే, అమెరికా తన ప్రయోజనాల కోసం ఒప్పందాలను ఉల్లంఘించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు వెనక్కి తగ్గడం అనేది కేవలం ఒక "వ్యూహాత్మక విరామం" మాత్రమే కావచ్చు. పరిస్థితులు చక్కబడ్డాక మళ్లీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే అవకాశం లేకపోలేదు.అమెరికా వెనక్కి తగ్గడం అనేది ఇరాన్ తెగువకు, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ప్రజా విప్లవానికి దక్కిన విజయంగా చూడాలి. అగ్రరాజ్యం తనంతట తాను శాంతిని కోరుకోలేదు, ప్రపంచ పరిస్థితులే అమెరికాను ఆ స్థితికి నెట్టాయి. ఒక చిన్న దేశం చూపించిన ధైర్యం, అగ్రరాజ్యాల అహంకారాన్ని సైతం అదుపు చేయగలదని ఈ పరిణామం నిరూపించింది.

## త్వరలో ఉద్యోగుల ఖాతాలోకి డిఏ బకాయిలు

### మంత్రి భట్టి విక్రమార్క

### - అసెంబ్లీలో భట్టి విక్రమార్క కీలక ప్రకటన

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ అసెంబ్లీ వేదిక గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమంపై కీలక ప్రసంగం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా జీతాల చెల్లింపు, పెండింగ్ డీఏలు, హెల్త్ కార్డులపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాం శమయ్యాయి. గత ప్రభుత్వం సుమారు 40,150 కోట్ల రూపాయల బకాయిలను పెట్టి వెళ్లిం దని, అందులో ఉద్యోగుల పెండింగ్ బిల్లులే 4,575 కోట్లు ఉన్నాయని భట్టి వెల్లడించారు. అయిన ప్పటికీ, తమ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే 6,146 కోట్ల రూపాయల బకాయి లను క్లియర్ చేశామని ఆయన గర్వంగా ప్రకటించారు.



### - భట్టి ప్రసంగంలోని ముఖ్యాంశాలు

ఉద్యోగులు గతంలో 15వ తేదీ వరకు జీతాల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు వేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా 700 కోట్లు చెల్లిస్తున్నామని, త్వరలోనే ఈ మొత్తాన్ని 1,000 కోట్లకు పెంచే ఆలోచనలో ఉన్నట్లు భట్టి పేర్కొన్నారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న హెల్త్ కార్డుల డిమాండ్‌ను నెరవేరుస్తూ, త్వరలోనే ఉద్యోగులకు పూర్తి స్థాయి నగదు రహిత వైద్య చికిత్స కార్డులను అందుబాటు లోకి తెస్తామన్నారు. ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబానికి 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. కొత్త పీఆర్సీ నివేదిక రాగానే అమలుపై నిర్ణయం తీసుకుంటామని, పెండింగ్ లో ఉన్న 4 డీఏలపై కూడా సానుకూల నిర్ణయం ఉంటుందని హామీ ఇచ్చారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేకనే గత ప్రభుత్వం ఉద్యోగుల పద వీ విరమణ వయస్సును పెంచింది అని భట్టి విమర్శించారు. దీనివల్ల 17 వేల మంది ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాల భారం ఇప్పుడు తమ ప్రభుత్వంపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగ సంఘాల పై ఆంక్షలు ఉండేవని, ఇప్పుడు సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసే స్వేచ్ఛ అందరికీ ఉందని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లా సెక్రటరీ ల ఎంపిక పట్ల శెట్టిపల్లి హర్షం.



ఏన్కూర్, నేటి శుభోదయ::కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు జిల్లా సెక్రెటరీల ను ఎంపిక చేయటం జరిగింది.ఈ నేపథ్యంలో ఏన్కూర్ మండలానికి చెందిన కొప్పుల ప్రభావతి , తంబళ్ల సామెల్ లను జిల్లా సెక్రటరీలు గా ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు హర్షంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ఏన్కూర్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం లో ఇద్దరికీ స్థానం కల్పించడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, మొదటినుంచి కష్టపడ్డ వ్యక్తులకు ప్రాధాన్యతను ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని ,కష్టపడ్డ వ్యక్తులను గుర్తించటమే కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.

## మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు

### . ప్రధాన కార్యదర్శిగా సయేందర్ రెడ్డి



మంథని,మార్చి-23, నేటి శుభోదయ: మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు, ప్రధాన కార్యదర్శులుగా సయేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం మంథని కోర్టు ఆవరణలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా కెవిఎల్ఎన్, హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా ముస్కుల సయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి, కార్యదర్శిగా కటుకం శ్రీనివాస్, కోశాధికారిగా సుభాష్, లైబ్రరీ కార్యదర్శిగా రాచర్ల రాజేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఆర్ల నాగరాజు, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సైకం భాస్కర్ రెడ్డి, లోకే రాధాకిషన్, శ్రీలక్ష్మి, శభానా లు ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది సత్యనారాయణ తెలిపారు.



## ఖజానా శాఖ హ్యాండ్‌బుక్-కమ్-డైరీ 2026 విడుదల



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ఖజానా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ట్రెజరీ డిపార్ట్మెంట్ హ్యాండ్ బుక్ కం డైరీ- 2026 ను జిల్లా ఖజానా అధికారి వి. సత్యనారాయణ ట్రెజరీ ఉద్యోగులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హ్యాండ్‌బుక్‌లో ట్రెజరీ ఉద్యోగులకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, విధానాలు మరియు అవసరమైన సమాచారం సమగ్రంగా క్రోడీకరించబడినట్లు తెలిపారు. ఈ పుస్తకం ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ రఫీ, కార్యదర్శి కొప్పు ప్రసాద్, ట్రెజరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకన్న , జిల్లా ట్రెజరీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి కార్యాలయంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ అంకురార్పణ

### - పసుపు కొమ్ములు కొట్టి అక్షింతలు కలిపిన మహిళా భక్తులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 27వ తేదీన స్థానిక టీటీడీ ఆవరణలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక టీటీడీ కార్యాలయంలో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ అంకురార్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో కార్యక్రమ కర్తలు టిటిడి జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి దంపతులు, మందడపు శంకర్ రెడ్డి దంపతులు, బోయినపల్లి కోటిరెడ్డి దంపతులు, తదితర దంపతులు శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం అంకురార్పణ పూజ పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. అయ్యవారు లక్ష్మీనారాయణ చేత ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం ఇస్కాన్ నుండి, రఘునాథపాలెం బాలాంజనేయ స్వామి దేవాలయం నుండి, ద్వారకా నగర్లోని శ్రీకృష్ణ మందిరం నుండి గోటి తలంబ్రాలు సేకరించి కమిటీ వారు చేసిన తలంబ్రాల తో కలిపారు. అయ్యవారు గణపతి పూజ పుణ్యావహచనం పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం మహిళా భక్తులు పసుపు కొమ్ములు కొట్టి, అక్షింతలు కలిపారు. శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మండలి కమిటీ సభ్యులు మందడపు శంకర్ రెడ్డి, కొండేటి గోపి, కర్నాటి రామకృష్ణారెడ్డి, బోయినపల్లి కోటిరెడ్డి, ఉప్పల సత్యనారాయణ రెడ్డి, పబ్బరాజు అచ్యుత రామారావులతోపాటు, టీటీడీ హిందూ ధర్మ ప్రచార కార్యకర్త పిలక నాగేందర్ రెడ్డి, భక్తులు శ్రీదేవి, వనం అప్పాజీ తదితరులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి




అశ్వరావుపేట మార్చి 23 (నేటి శుభోదయ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ధైర్యానికి ప్రతీక దేశభక్తికి ప్రతి రూపం ధీరత్వానికి మారుపేరు నవతరానికి స్ఫూర్తిదామరణాన్ని సైతం ముద్దాడిన విప్లవ వీర కిశో రాలు భయం ఎరుగని భారతీ యులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, ల అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు బానోతు బాలాజీ పేర్కొన్నారు చంద్రుగొండ మండలంలో ఘనంగా ఏఐఎస్ ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా స మితి సభ్యులు బాలాజీ మరియు ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అనిల్ కుమార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు.అ నంతరం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భారతదేశ స్వతంత్ర ఉద్యమానికి స్వాతంత్ర్య జ్వాల లను తన మనసు నిండా నిం పు కొని స్వాతంత్రం ఉద్యమం వైపు ఆకర్షితులై భారత దేశ స్వతంత్ర సంగ్రామం వైపు అడుగులు వేశారు అన్నారు. స్వాతంత్ర పోరాటం ఉవె త్తిన ఎగసి పడుతున్న తరుణంలో 1929 న పార్లమెంట్ పై బాటకే శ్వ ర దత్ తో పొగ బాంబులు వేసి కర పత్రాలు విధి జల్లి విప్లవం వర్ధిల్లా లి.నినాదాలు ఇచ్చాడు భగత్ సిం గ్ కు భారతరత్న ఇవ్వాలి ఆయన చరిత్రను పాఠ్యాంశాలో చేర్చాలి అ న్నారు.మార్క్సిజం వైపు భగత్ సింగ్ ఆలోచనలు భగత్ సింగ్ అత ని సహచరులు భారత కమ్యూని స్ట పార్టీ వైపు ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించారు భగత్ సింగ్ రాజు గు రు సుఖదేవ్ ల ఊరిని ఆపి ఉంటే దేశంలో ఉన్న యువత విద్యార్థు ల్లో భగత్ సింగ్ స్వాతంత్ర జ్వాల లను మరింత రగిలించేవాడని అ న్నారు భగత్ సింగ్ బలిదానం ద్వా రా అమరవీరుడిగా భగత్ సింగ్ గుర్తింపు పొందాడు భగత్ సింగ్ మరణం తర్వాత దేశంలో విప్లవ ఉద్యమాలు మరింత బలపడ్డాయ ని భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో విప్లవ భావజాలం కలిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ ఎఫ్ ఏర్పాటుకు దోహదపడ్డాయని ఆయన అన్నారు సార్వభౌమ అధి కారంలౌకికవాదంసోషలిజం సెక్యు లరిజం కమ్యూనిజం కోసం పోరా డుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తి ప్ర దాత భగత్సింగ్ అని ఆయన కొని యాడారు నేటి తరానికి స్ఫూర్తిదా త చరిత్ర వీరుల్ని విప్లవదీరులని పట్టిస్తుంది అలాంటి పోరాట యో ధుడిని భగత్ సింగ్ భారతమాత సంఖ్యలను తెంచేందుకు ఉరితా డుని పూలమాలలుగా వేసుకొని ధైర్యశాలి ఆదర్శానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకొ ని నేటి యువత విద్యార్థులువిద్యా కాషాయకరణ కార్పొరేటీకరణ ప్రై వేటీకరణ మతోన్మాదానికి వ్యతిరే కంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో మండల నాయకులు అఖిల్, మనీ ,శివ, నరేష్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## విషం చిమ్మిన వంకర మనిషి



మార్చి 23 (నేటి శుభోదయ) : వక్ర భాష్యాలతోటి ప్రవచనాలు వల్లించే ఓ ఘనాపాటి నీవి కానే కావు ప్రవచనాలు అవి అసందర్భ ప్రేలాపనలు భావదారిద్ర్యపు ఉపన్యాసాలు సర్కారు బడి పిల్లల గురించి నీకేం తెలుసు వాళ్ల కుటుంబ నేపథ్యాలు నీకేమి ఎరుక పంపు నీళ్లతో కడుపు మంటలార్చుకునే దీన స్థితి నీకేం తెలుసు ఒక్కపూట అన్నం మెతుకులు దొరికితే చాలనుకునే బీదరికం గురించి నీకేం తెలుసు జానెడు పొట్టకోసం పిడికెడు మెతుకులకై ఆవురావురమంటూ ఆబగా ఆరాటపడే ఆ పేదరికం గురించి నీకేం తెలుసు పేదరికంతో చదువుకు దూరమయ్యే బాలలు గురించి నీకు తెలియదా పేదరికంపై విషం చిమ్మడం నీ మరుగుజ్జు బుద్ధికి నిదర్శనం చదివినవి గుర్తుండాలంటే ఆరోగ్యం బాగుండాలని ఆరోగ్యం బాగుండాలంటే పిల్లలకుపోషకాహారం అందించాలనే కదా ఈ పథకం దీని ద్వారా బిడ్డలెంత ఆరోగ్యంగా వున్నారో తెలుసా బడిలో ఇచ్చే గుడ్డును తినకుండా ఇంట్లో మంచాన మూల్గేటి అమ్మ కోసం పట్టుకెళ్లే ఆ పేద పిల్లల ప్రేమ గురించి నీకు తెలుసా తలకు నూనె కాళ్లకు చెప్పుల్లేని పేద పిల్లలయ్యా వాళ్లు బడి భోజనంతో పిల్లల నమోదు పెరిగి కళ కళ లాడుతున్నాయయ్యా స్కూళ్లు పిల్లలకిచ్చే ఉచితాలన్నీ వాళ్ల హక్కు దాన్ని కాదని చదివితే చదవండి లేకుంటే మానేయండని హుకుం జారీ చేయడానికి నీవెవరు? ప్రతి దాంట్లో వేలుపెట్టి గెలికి అభాసుపాలవ్వకు మెదళ్లు తినే ఓ మోతుబరీ నువ్వేది చెబితే అది నమ్మడానికి సిద్ధంగా ఎవరూ లేరు మరి. - విద్యాసాగర్

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# అత్తాపూర్ సర్కిల్ లో ఇంటింటి చెత్తను ఇంటి ముందుకు వచ్చే ఆటో రిక్షాకి అందించండి

### ఉప కమిషనర్ సమ్మయ్య.




రాజేంద్రనగర్,మార్చి23(నేటి శుభోదయ): ప్రతి ఇంట్లో వెలువడే తడి పొడి చెత్తను ఇంటి ముందుకు వచ్చే ఆటో రిక్షాకు అందించి తోడ్పాటు అందించాలని అత్తాపూర్ సర్కిల్ వాసులకు తెలపడం జరిగిందని ఉప కమిషనర్ సమ్మయ్య సూచించారు.సోమవారంఅత్తాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో అత్తాపూర్ సర్కిల్‌లోని హైదరగూడ వార్డు,విజ్ఞాన్ జూనియర్ కళాశాల వద్ద ఉన్న జీవీపీ(కూరగాయల దుకాణం పాయింట్)తొలగింపు కార్యక్రమం నిర్వహించబడిందన్నారు.ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు,ఆర్ పిలు,ఎస్ ఎఫ్ ఏలు,ఎస్ ఎస్ లు,సిఓలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.అలాగే ఎస్ ఎటి ఆటోకు చెత్త వేయని వారి ఇళ్లకు వెళ్లి,ప్రతిరోజూ తమ ఇంటి చెత్తను ఎస్ఎటి ఆటోకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇదే విధంగా అత్తాపూర్ సర్కిల్-20 పరిధిలోని అన్ని వార్డుల్లో జిహెచ్ఎంసి సిబ్బంది ర్యాలీలు నిర్వహించి,ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమం 23 నుండి 28 వరకు కొనసాగుతుంది.సోమవారం




నిర్వహించిన ప్రదేశాలు..అత్తాపూర్‌పిలర్ నం.137, హైదరగూడవిజ్ఞాన్ జూనియర్ కళాశాల,సులేమాన్ నగర్‌హనుమాన్ ఆలయం, చింతలమెట్, శాస్త్రిపురంశాస్త్రిపురం బస్ స్టాప్, కట్టేదాన్ఎమ్మెల్యే హౌస్,లక్ష్మీగూడ మైలార్దేవ పల్లినేహా పాయింట్, గగన్‌పహాడ్ ప్రజలకు విజ్ఞప్తి. .ప్రతి కుటుంబం తమ బాధ్యతగా భావించి,ఇంటిలోని రోజువారీ చెత్తను తప్పనిసరిగాఆటోకు అందించాలని మనవి.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ సమ్మయ్య,తిరుపతి(డిప్యూటీ ఈఈ ఎస్డబ్ల్యుఎం),ఏఈ ఆశిష్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజి ఎన్ ఆర్ ఇజి ఎస్ నిధుల మళ్లింపుపై సర్పంచుల ధర్నా

### మెటీరియల్ కంపోనెంట్ నిధులు ఇవ్వాలని డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 23 (నేటి శుభోదయ)ఎంజిఎన్ఆర్ఇజిఎన్ (ఉపాధి హామీ పథకం) కింద గ్రామలలో లేబర్ కంపోనెంట్ ద్వారా దాదాపు రూ.50 లక్షల పనులు కూలీల చేత పూర్తి చేయించినప్పటికీ, సంబంధిత మెటీరియల్ కంపోనెంట్ నిధులు మంజూరు కాకపోవడం సర్పంచులు ఆగ్రహానికి దారితీసింది. బి ఆర్ ఎస్ బిజెపి సర్పంచులు,నాయకులు ఎంపీడీవో కార్యాలయం ముందు బైటంచి ధర్నా నిర్వహించారు. సర్పంచులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ పనులకు అనుగుణంగా 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ కింద సుమారు ఒకొక్క గ్రామానికి రూ.20 నుండి 30 లక్షల నిధులు విడుదల కావాల్సి ఉంది. అయితే, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తమ ప్రభావంతో జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చి బి ఆర్ ఎస్,బిజెపి సర్పంచులు ఉన్న గ్రామానికి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉన్న గ్రామాలకు మళ్లించడం జరిగింది . దీంతో గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వంటి కీలక పనులు ఆగిపోయాయని సర్పంచ్ లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మా గ్రామానికి కేటాయించాల్సిన 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్, సుంకరి మంజుల పరుశురాం ,గడ్డం ముత్తమ్మ,ఎరుకల యతీశ్వర్ గౌడ్, కొంగరి యాదగిరి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,దీ=ూ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి,యాస ఇంద్రారెడ్డి,భాషబోయిన ఉప్పలయ్య,కంభోజు భానుప్రకాష్,కోరె బిక్షపతి పంజాల వెంకటేష్ ,దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, సోమరాజు, కొల సత్తయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్ బండారి సత్యనారాయణ, సోలిపురం అరుణ, నాతి రాజు గౌడ్,ఎరుకల స్వామి,ఎలందర్,గడ్డం సతీష్,గడ్డం అశోక్, యాటమధు బొక్క వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సహకార సంస్థ తో ఎం.ఓ.యు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా సహకార సంస్థతో , స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల కామర్స్ విభాగం తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈసందర్భంగా కళాశాలలో కోఆపరేటివ్ క్లబ్ ను సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా సహకార చట్టాలు,తదితర అంశాలపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడానికి దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సహకార విభాగం అధికారి గంగాధర్, కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ ఉషశ్రీ, వరంగల్ కోఆరేటివ్ విభాగ రిసోర్స్ పర్సన్ రాజయ్య, కామర్స్ విభాగాధిపతి డా.పి.సర్వేశ్వరరావు, విభాగ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి



అశ్వరావుపేట మార్చి 23 (నేటి శుభోదయ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రశీ లో అమరజీవి షాహీద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సభ సిఐటియు ఆ ధ్వర్యంలోఘనంగానిర్వహించడం జరిగిందిఅనంతరం సిఐటియు నా యకులు గంటా శ్రీనివాసరావు భగ త్ సింగ్ చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు మాట్లాడు తూభగత్ సింగ్, రాజ్ గురు,సుకు దేవ్ లు దేశం కోసం దేశ ప్రజల కో సం తమ ప్రాణాలు త్యాగం చేశార ని గుర్తు చేశారు. భగత్ సింగ్ సుఖ దేవ్ రాజ్ గురు ఆశయ సాధన కో సం నేడు కార్మిక వర్గం శ్రామిక ప్రజా నీకం ఉద్యమ పోరాటాలు నిర్వ హించాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో సిఐటియు మండల నాయ కులు గంటా శ్రీనివాసరావు, చిక్కు ల శ్రీను, మేకల రమేష్, కృష్ణ, చిట్టె మ్మ, భద్రయ్య, చంద్రం,తదితరులు పాల్గొన్నారు.

### మాజీ జడ్పీటిసి సతిమణిని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

### - సర్పంచ్ బాబురావు చిత్ర పటానికి పూలతో నివాళులు



కారేపల్లి, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణి కి ఇటీవల మోకాళ్ళ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇంటికి సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వెళ్లి వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాత కమలపురం గ్రామ సర్పంచ్ తేజవత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, సర్పంచ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆదేగ్రామానికి చెందిన కట్ల ఫకీరయ్య భార్య కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ



సభ్యులు, వారి కుమారుడు కట్ల తిరుపతయ్య లను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ సంఘం మండల మాజీ అధ్యక్షుడు ధరవత్ పాండ్య నాయక్, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, స్థానిక నాయకులు టీడీపీ పాత కమలాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షులు కొత్త తిరుపతయ్య, కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు,కొడిమళ్ల వెంకన్న కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్, సపావట్ కోటి పాతకమలాపురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు, భూక్య రవి, శ్రావణ్, రాజేష్, కోటి, దారావత్ వెంకట్, గిరిజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, బాణోత్ రాజేష్ నాయక్, ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొత్త వెంకట్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సొంత నిధులతో వైఫై ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్ దండు శివకుమార్



రాజేంద్రనగర్, మార్చి23 (నేటి శుభోదయ):సుల్తాన్ పల్లి గ్రామ పంచాయతీలో పెన్షన్ కోసం గ్రామ కార్యదర్శి పంచాయితీ యాప్ అప్లోడ్ పనులకుటసిగ్నల్‌ఊప్రాబ్లెమ్ వస్తున్న సందర్భాన గ్రామ ఉప సర్పంచ్ దండు శివ కుమార్ తన సొంత నిధులతో వైఫైని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున సోమవారం నుంచి గ్రామ పెన్షన్ కి సంబంధించి ఎటువంటి సిగ్నల్స్ ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందన్నారు.

## కడారి లక్ష్మీనారాయణ మృతి పట్ల తీవ్ర సంతాపం

### వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీ గణపతి పరపతి సంఘం అండగా ఉంటుంది

### సంఘం అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్



వరంగల్ ప్రతినిధి : మార్చి 23 నేటి శుభోదయ :కడారి లక్ష్మీనారాయణ ఆకస్మికంగా మరణించడం పట్ల ఏల్గూర్ రంగంపేట ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.వారి మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటుగా నిలిచింది.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మీ గణపతి పరపతి సంఘం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వరంగల్ జిల్లా సంగెం మండలం ఏల్గూర్ రంగంపేటకు చెందిన లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించడం పట్ల గ్రామానికి తీరని లోటు.సోమవారం గ్రామంలో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సంతాప సభలో సంఘం అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ.లక్ష్మీనారాయణ శ్రీ లక్ష్మీ గణపతి పరపతి సంఘం సభ్యునిగా పనిచేసి,సంఘ అభివృద్ధికి తనవంతు సేవలు అందించారు.ఈ సంఘంలో మొత్తం 241 మంది సభ్యులు ఉన్నారు. సంఘానికి చెందిన ఏ సభ్యుడు అకాల మరణం చెందినా, వారి కుటుంబానికి సంఘం తరపున రూ.30,వేలు ఆర్థిక సహాయం అందజేస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని సంఘం అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ తెలిపారు.ఈ సంతాప సమావేశంలో శాశ్వత సభ్యులు శాబోతు శ్రీనివాస్, సంబరాజు అజయ్, కమిటీ అంకేశ్వరపు సునీత,సభ్యులు రావుల సదానందం,బందెల రమేశ్ బాబు,రెడ్డబోయిన కార్తీక్ తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# వికారాబాద్ ప్రజల ఆవేదన గళం




నేటి శుభోదయ వికారాబాద్ 23 మార్చి : కాంగ్రెస్ పార్టీ పాలనకు రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా, వికారాబాద్ జిల్లా ప్రధాన పట్టణం పరిస్థితి చూస్తే అభివృద్ధి కన్నా అవస్థలే ఎక్కువగా కనిపిస్తోంది అనే భావన ప్రజల్లో పెరుగుతోంది. ఎక్కడ చూసినా మోరీలు తవ్వి వదిలేయడం, రోడ్ల మీదే మురుగు నీరు పారడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులపై వ్యాపిస్తున్న దుర్వాసన రోజువారీ జీవనాన్ని కష్టతరం చేస్తోంది.ఇది సరిపోదన్నట్లు, పట్టణంలో ఉన్న మూడు రైల్వే గేట్లు ట్రాఫిక్ సమస్యలను మరింత పెంచుతున్నాయి. వాహనదారులు ట్రాఫిక్ కి నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బీజేఆర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ వరకు డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరిగే ప్రమాదం ఉంది. ఎన్టీఆర్ చౌరస్తా వద్ద సిగ్నల్ లేకపోవడం, ట్రాఫిక్ నియంత్రణలో లోపం ఉండటం వల్ల రోజూ గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి.పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అందించడంలో పాలకులు విఫలమవుతున్నారా లేక బాధ్యతల పట్ల నిర్లక్ష్యం పెరిగిందా? అనే ప్రశ్నలు ప్రజల మనసుల్లో మోగుతున్నాయి. సమస్యలు రోజురోజుకూ పెరుగుతుంటే, పరిష్కారాలపై మాత్రం స్పష్టత కనిపించకపోవడం ప్రజలను నిరాశకు గురిచేస్తోంది.సగటు మనిషి కోణంలో చూస్తే, ఇది కేవలం రాజకీయ విమర్శ కాదుడ ఇది తన ఊరు శుభ్రంగా, సురక్షితంగా ఉండాలని కోరుకునే సాధారణ పౌరుడి బాధ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడికి పోయాయి? పట్టణ అభివృద్ధి ఎప్పుడు కనిపిస్తుంది? అనే ఎదురు చూపుల్లో వికారాబాద్ ప్రజలు ఉన్నారు.

## ఆధునిక కల్చర్లతో జీవితాలు ఆగం అతలాకుతలం

ఖమ్మం, నేటి శుభోదయ ::: పబ్ కల్చర్ గబ్బు కల్చర్ గా మారుతుంది. వీకెండ్ కల్చర్ విచ్చలవిడిగా మారుతుంది. చాటింగ్ మాటున చెడు అలవాట్లు, ఫామ్ హౌస్ పార్టీల పేరుట విచ్చలవిడితనం, విష సంస్కృతి గంజాయి కల్చర్ మాటున గలీజ్ పనులు. మద్యం కల్చర్ పేరిట మారణ హోమాలు, సహజీవన ముసుగులో అసాంఘిక నైతికత కు తెర తీసున్నారు. కార్యకలాపాలు ఇప్పటికే ఈ సంస్కృతులు సమాజాన్ని పీడిస్తూ యువత దురలవాట్లకు బానిసలవుతున్నారు. విచ్చలవిడి శృంగారం విశ్రంకలమవుతుంది. దీనికి తోడు ఇటీవల ఒక కొత్త కల్చర్ సమాజంలోకి అడిగింది. అదే షుగర్ కల్చర్ ఈ కల్చర్ తో వయోభేదం ఉండదు డబ్బే పరమావధిగా విశ్రం కులత్వం పెట్రేగిపోయే విధంగా ముందుకు వస్తుంది. ఇటువంటి సంస్కృతులు యువత భావితవ్యాన్ని సర్వ నాశనం చేస్తున్నాయి, బానిసలుగా చేస్తున్నాయి. ఈ వ్యసనాలు బారిన చదువు, ఆరోగ్యం, పరువు పోతున్న ఈ ఈ సంస్కృతలను కట్టడి చేసి విచ్చలవిడిగా జరిగే వాటిని అదుపు చేస్తేనే కొంతవరకు నివారించిన వారమవుతాం. ఈ సంస్కృతిలో బారిన తమ పిల్లలు ఆకర్షితులుగా కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి . ఈ సంస్కృతలపై స్వచ్ఛంద సంస్థలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడేనా చాలా వరకు నివారించగలుగుతాం. వీటిని కట్టడి చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో మరిన్ని విశ్వసంస్కృతులు రాకుండా అడ్డుకోగలిగిన వారమవుతాం.

# ఘనంగా భగత్ సింగ్ 95 వర్ధంతి వేడుకలు

### పురవీధులలో అరుణ వెలుగు లీనిన కాగడాలు

### - దేశభక్తికి ప్రతీకగా నిలిచిన యోధుడు : దండి సురేష్



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు 28వ వార్డులోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల పురవీధులు కాగడాల జ్వాలలతో అరుణ కాంతులీనినాయి. పెద్ద ఎత్తున యువకులు, సిపిఐ నాయకులు పాల్గొని ఇంకిలాల్ జిందాబాద్ భగత్ సింగ్ అమర్ రహే అంటూ దారి పొడుగునా నినదించారు. ఈ ర్యాలీ 28, 29 వ వార్డులలో కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ నూనుగు మీసాల ప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. నాడు దేశభక్తి అంటే ప్రతి ఒక్కరి బాధ్యతగా దేశం కోసం అమరులయ్యారన్నారు. కానీ నేడు బిజెపి తన రాజకీయ పబ్బం కోసం దేశభక్తి పేరిట ప్రజలను కుల, మతాల పేరిట విడదీస్తుందని ఆరోపించారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం నేటి యువతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ కౌన్సిలర్లు



దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , నాయకులు వెన్నం భాస్కర్, వెంపటి రాము, బియ్యాల రాజు, అక్కినపల్లి దేవయ్య , ఏవైఎఫ్ నాయకులు రమేష్, ఉపేందర్ , మిరియాల నరుణ్ తేజ్, కిరణ్, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యానికి ప్రతీక దేశభక్తికి ప్రతిరూపం

### - ధీరత్వానికి మారుపేరు

### నవతరానికి స్ఫూర్తిదాత

### - మరణాన్ని సైతం ముద్దాడిన విప్లవ వీర కిశోరాలు

### - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ ల 95వ




వర్ధంతిఖమ్మం, నేటి శుభోదయ ::: భయం ఎరుగని భారతీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, ల అని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో ఏఐఎస్ఎఫ్ ఎస్ ఆర్ అండ్ బి జిఎన్ ఆర్ డిగ్రీ (అటానమస్) కళాశాల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ,జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భారతదేశ స్వతంత్ర ఉద్యమానికి స్వాతంత్ర్య జ్వాలలను తన మనసు నిండా నింపుకొని స్వాతంత్రం ఉద్యమం వైపు ఆకర్షితులై భారత దేశ స్వతంత్ర సంగ్రామం వైపు అడుగులు వేశారు అన్నారు. స్వాతంత్ర పోరాటం ఉవెత్తిన ఎగసి పడుతున్న తరుణంలో 1929 నా పార్లమెంట్ పై బాటకేశ్వర దత్ తో పొగ బాంబులు వేసి కరపత్రాలు విధి జల్లి విప్లవం వర్ధిల్లాలి. నినాదాలు ఇచ్చాడు భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి ఆయన చరిత్రను పాఠ్యాంశాలో చేర్చాలి అన్నారు.మార్క్సిజం వైపు భగత్ సింగ్ ఆలోచనలు భగత్ సింగ్ అతని సహచరులు భారత కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించారు. భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ ల ఊరిని ఆపి ఉంటే దేశంలో ఉన్న యువత విద్యార్థుల్లో భగత్ సింగ్ స్వాతంత్ర జ్వాలలను మరింత రగిలించేవాడని ఆయన అన్నారు భగత్ సింగ్ బలిదానం ద్వారా అమరవీరుడిగా భగత్ సింగ్ గుర్తింపు పొందాడు. భగత్ సింగ్ మరణం తర్వాత దేశంలో విప్ల ఉద్యమాలు మరింత బలపడ్డాయని భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో విప్లవ భావజాలం కలిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఏర్పాటుకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. సార్వభౌమ అధికారం లౌకికవాదం సోషలిజం సెక్యులరిజం కమ్యూనిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తి ప్రదాత భగత్సింగ్ అని ఆయన కొనియాడారు. నేటి తరానికి స్ఫూర్తిదాత చరిత్ర వీరుల్ని విప్లవదీరులని పట్టిస్తుంది. అలాంటి పోరాట యోధుడిని భగత్ సింగ్ భారతమాత సంఖ్యలను తెంచేందుకు ఉరితాడుని పూలమాలలుగా వేసుకొని ధైర్యశాలి ఆదర్శానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకొని నేటి యువత విద్యార్థులు విద్యా కాషాయకరణ కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గోపి, కౌశిక్, పవన్, గోపి,ఆకాష్, బన్నీ, సురేష్, సిద్ధూ, సంతోష్, పావని, స్వాతి, కళ్యాణి, నవ్య, ఉమామహేశ్వరి, పూజిత, కృప తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులు, నిర్బంధాలు బీజేపీని ఆపలేవు




కేశంపేట, నేటి శుభోదయ :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన “చలో అసెంబ్లీ” ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అని బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీ తెలిపారు.ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజల హక్కుల కోసం బీజేపీ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అరెస్ట్ అయిన వారిలో నరేందర్ రెడ్డి, కంచుకోట నర్సింహ్మా, భక్తవత్సల, రమేష్, రావుల రాకేష్ తదితరులు ఉన్నారు.

## భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న 7.4 కేజీల ఎండు గంజాయి పట్టివేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ , ఈఎస్ కే తిరుపతి ల ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ చావా శ్రీహరి రావు సిబ్బంది కలిసి భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం (నెంబర్ లేదు) ను ఆపి తనిఖీ చేయగా దానిలో 7.4 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని బొడ్డు చందు తండ్రి యోగేంద్ర ప్రసాద్ గ్రామం చేర్యాల, మండలం సిద్దిపేట (జిల్లా), కూరాకుల రోహిత్ తండ్రి శ్రీనివాస్ ఆర్/ఓ చేర్యాల (గ్రామం, మండలం) సిద్దిపేట(జిల్లా) లు ఒడిశా రాష్ట్రం లోని కలిమెల నుండి చేర్యాల కు తరలిస్తూ పట్టుబడ్డారు తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,1 ద్విచక్ర వాహనం , 2 సెల్ ఫోన్లు, 2 ముద్దాయిలను ( వీటి మొత్తం విలువ రూ.4,90,000 ) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీష్, విజయ్, వీరబాబు లు పాల్గొన్నారు.

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్




న్యూఢిల్లీ : సోమవారం లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీష్ తివారీ విమర్శించారు.

## ప్రపంచంలో 1970ల నాటికన్నా తీవ్రమైన చమురు సంక్షోభం




సిడ్నీ : 1970ల నాటి రెండు సంక్షోభాల కన్నా తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) చీఫ్ ఫతిహ్ బిరోల్ హెచ్చరించారు. కాన్‌బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు మరియు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ఈ సంక్షోభం ప్రస్తుతం రెండు చమురు సంక్షోభాలు మరియు గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని అన్నారు. హార్ముజ్ జలసంధిని మూసివేయడం మరియు ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెల్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, వీలైనంత త్వరగా ఈసమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అయితే ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హార్ముజ్ జలసంధిని తెవరడమేనని స్పష్టం చేశారు.

## కెన్యాలో వర్షాలు వరదల వల్ల 80 మందికిపైగా మృతి



నైరోబి : కెన్యాలో వర్షం బీభత్సం సృష్టించింది. వర్షాలు వరదల వల్ల 81 మంది మృతి చెందారని కెన్యా నేషనల్ పోలీస్ సర్వీస్ (ఎన్‌పిఎస్) ఆదివారం వెల్లడించింది. ఈ వర్షాలకు అత్యధికంగా దేశ రాజధాని నైరోబి తీవ్ర ప్రభావితమైంది. నైరోబిలో అత్యధిక ప్రాణ నష్టం జరిగింది. ఈ వర్షాలకు నైరోబిలో 37 మంది చనిపోయారు. ఇక తూర్పు ప్రాంతంలో 21, తీర ప్రాంతంలో 5, న్యాంజా ప్రాంతంలో 7, రిఫ్ట్ వ్యాలీలో 8, కెన్యాలోని మధ్య ప్రాంతంలో 3 మరణాలు సంభవించాయని ఎన్‌పిఎస్ ప్రకటన పేర్కొంది. కాగా, వరదల వల్ల పలు ప్రాంతాల్లో రోడ్లు, మార్కెట్లు, రహదారులు, నీరు, విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. 2,690 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే 48 గంటల్లో కూడా నైరోబి, కెన్యా మధ్య, తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కెన్యా వాతావరణ శాఖ (కెఎండి) హెచ్చరించింది.

## కుకీజోచైర్మన్‌పై సాయుధ దుండగుల దాడి..

# భద్రతా దళాల కాల్పులు



ఇంఫాల్ : మణిపూర్‌లోని కుకీజో కమ్యూనిటీ చైర్మన్ హెచ్.థాంగ్లెట్‌పై దాడికి యత్నించిన సాయుధ దుండుగలపై కాల్పులు జరిపినట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లా కేంద్రంలోని చైర్మన్ నివాసంలో ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపిస్తూ ఆదివారం మధ్యాహ్నం ఆయుధాలు ధరించిన కొందరు యువకులు ఆయన నివాసంపై రాళ్లు రువ్వడంతో పాటు లోపలికి చొరబడేందుకు యత్నించారు. భద్రతా దళాలు టియర్‌గ్యాస్ ప్రయోగించి, వారిని చెదరగొట్టాయి. వెనక్కి వెళ్లిన దుండుగులు ఆదివారం రాత్రి తిరిగి చైర్మన్ నివాసంలోకి చొరబడేందుకు యత్నించగా, వారిని అడ్డుకునేందుకు కాల్పులు జరిపినట్లు భద్రతా దళాలు పేర్కొన్నాయి. చురాచంద్‌పూర్ జిల్లా సమీపంలోని తుయిబాంగ్ ప్రాంతంలో కొందరు ఆందోళనకారులు టైర్లను తగులబెట్టారని, టియర్‌గ్యాస్‌తోవారిని చెదరగొట్టారని అన్నారు.

## అది భస్మాసుర హస్తంగా మారింది: హరీష్‌రావు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మాయమాటలతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రైతుల పాలిట అభయ హస్తం భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను రూ.15 వేలకు ఎప్పుడు పెంచుతారో చెప్పాలని నిలదీశారు. తెలంగాణఅసెంబ్లీలో హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు తీరుపై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామని బడ్జెట్‌లో చెబుతున్నారు. ఈ ప్రభుత్వం రూ.19 వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టింది. రాష్ట్రమంతా రైతు రుణమాఫీ అమలు కాలేదు. రైతుల పాలిట అభయ హస్తం భస్మాసుర హస్తంగా మారింది. రైతు రుణమాఫీ కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. ఏ నియోజక వర్గంలో చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. రుణమాఫీ అమలు పూర్తయిపోయిందని ప్రభుత్వం చెబుతోంది. ఏ గ్రామం వెళ్లినా తమకు రుణమాఫీ కాలేదని రైతులు చెబుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలని కేసీఆర్ రైతు బంధును ప్రవేశపెట్టారు. ఎన్ని విపత్తులు వచ్చినా రైతు బంధును కేసీఆర్ ఆపలేదు. మేము ఒక్క సీజన్ కూడా రైతు బంధును ఎగ్గొట్టలేదు. నాట్లు వేసే సమయంలో ఇవ్వాల్సిన రైతు భరోసాను కోతల సమయంలో ఇస్తున్నారు. మీరు ఎగ్గొట్టిన రైతు భరోసాను ఎప్పుడు ఇస్తారు? బడ్జెట్ ప్రతులను కాపీ పేస్ట్ చేస్తున్నారు. రాజీవ్ యువ వికాసం అంటూ గత బడ్జెట్ లో రూ.6వేల కోట్లు పెట్టారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. గతసారి యువ వికాసం నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?' అని హరీష్ రావు అన్నారు.

# ఆటో వాలా బతుకులు గ్యాస్ కొరతతో చిన్న భిన్నం

**ఆటో వాలా బతుకులు నిత్యం పులి మీద స్వారీ లాంటిదే**

**ఆటో డ్రైవర్లకు నిత్యం బతుకు పోరాటమే**

**హైదరాబాద్‌లో సి ఎన్ జి గ్యాస్ కొరత, ఆటో డ్రైవర్ల ఆవేదన.**

**- హైదరాబాద్ మహానగరంలో గ్యాస్ కొరతతో బ్లాక్ మార్కెట్‌కు రెక్కలు ఆటో డ్రైవర్ జేబుకు చిల్లు**



హైదరాబాద్ మార్చ్ 23 (నేటి శుభోదయ): సికింద్రాబాద్ పరిధిలోని లాలాపేట్ గ్యాస్ బంకులో గ్యాస్ కోసం క్యూ లైన్ కట్టిన ఆటో డ్రైవర్లు పట్టించుకోని ప్రభుత్వాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు. తెలంగాణలో ఉన్న గ్యాస్ సరఫరా చేసే బంకుల్లో ఇరాన్ ఇజ్రాయిల్ యుద్దాలతో ఆర్మోజ్ జల సంధి మూసివేయడంతో చమురు దిగుమతి చేసుకునే దేశాలలో భారతదేశం ఒకటి అందులో భాగంగానే గత కొన్ని రోజులుగా అరుమూజ్ జల సంధి ఇరాన్ మూసివేయడంతో దేశంలో ప్రతిరోజు వినియోగించే చమురు




నిలువలు తగ్గడంతో, సీఎన్జీ ఎల్పిజి లతో నడిచే వాహనాలకు ఇబ్బందికరంగా మారిందని నిత్యం వ్యాపారాలు చేసుకునే ఆటో డ్రైవర్లు ఇతర ఎల్పిజి సిఎన్జి కార్లు డ్రైవర్లకు గ్యాస్ దొరకకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని ఆటో డ్రైవర్లు గ్యాస్ బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చమురు నిల్వలు ఎక్కువగానే ఉన్నాయని చెబుతున్న అవి ఎక్కడ కూడా కనిపించడం లేదంటూ ఈ ప్రభావం ప్రజలపై పెను ప్రభావం చూపుతుందని, ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ప్రజలకు గ్యాస్ కొరత లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజలకు ప్రభుత్వాలపై నమ్మకం పోతుందని, ప్రజా ప్రభుత్వాలు అని చెప్పుకునే నాయకులు చమురు నిలువల గురించి ఎలాంటి ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నడుపుతున్నారని ప్రతిపక్ష నాయకులు ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకులు రోడ్లపై నిరసన చేయాలని పిలుపునిస్తే నాయకులను ఇంటి వద్దని గృహనిర్బంధం అరెస్టులు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఆటో డ్రైవర్లకు సీఎన్జీ, ఎల్పిజి గ్యాస్ లు దొరకక ఇబ్బంది పడుతుంటే ఒక్కో ప్రాంతంలో ఒక్కో రేటుతో లీటర్ గ్యాస్ కు ఒక్కో విధంగా వసూలు చేస్తున్నారని ప్రభుత్వ బంకుల్లో 68 రూపాయలు వసూలు చేస్తే ప్రైవేటు బంకుల్లో 90 రూపాయల నుండి 110 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని, సంబంధిత శాఖ దృష్టి పెట్టి అందరికీ ఒకే విధంగా ఒకే విధానం ఉండేలా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అంటూ ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు .

# తెలంగాణలో కొత్త రిక్రూట్మెంట్ జరిగేనా ?

- ప్రస్తుతం ఉద్యోగులలో మానసిక ఒత్తిడి ప్రభుత్వ ఉద్యోగం అంటేనే విసిగిపోతున్న ఉద్యోగస్తులు
- ఒక సంవత్సరంలో సుమారు 15 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్
- ఎం.ఎ. లు పి.హెచ్.డి లు చేసిన యువత పెడదారిలో పట్టేలా చేస్తున్న ప్రభుత్వాలు
- అరణ్యంలో నక్సలైట్లు లేకుండా చేస్తున్న ప్రభుత్వాలు మరో ప్రజా యుద్ధమం రాకుండా ఆపుతారా ?
- కొంతమంది ఉన్న నక్సలిజాన్ని ఆపగలరేమో కానీ ప్రజా తిరుగుబాటు ఆపగలిగే శక్తి ఏ ప్రభుత్వానికి లేదు
- శ్రీలంక లాంటి దేశాల రాజకీయ నాయకులను చూసి బుద్ధి తెచ్చుకోవాలంటున్న మేధావులు




గంగి కృష్ణ హైదరాబాద్ మార్చి 22 (నేటి శుభోదయ) తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి సంవత్సరం సుమారు 15వేయిల మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఏటా రిటైర్మెంట్ అవుతున్న కొత్త రిక్రూట్మెంట్ చేయకపోవడం విడ్డూరంగా ఉందని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 15 వేయిల నుండి 16వేయిల వరకు ప్రతి సంవత్సరం రిటర్మెంట్ అవుతున్న ప్రభుత్వ ఉద్యోగులు రోజురోజుకీ తగ్గుముఖం పడుతున్న కొత్త రిక్రూట్మెంట్ చేయకపోవడంతో ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఒకసారి ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని మేధావులు సూచిస్తున్నారు. రోజు రోజుకి రాష్ట్రంలో పెరిగిపోతున్న జనాభా ప్రాతిపదికన ఉద్యోగ భర్తీలు పెంచాలని చట్టాలు చెబుతున్న ప్రభుత్వం నడిపే రాజకీయ నాయకులు మాత్రం దానిని పెడచేవున పెడుతూ రిక్రూట్మెంట్ చేయకుండా కాలయాపన చేస్తూ మిగిలిన ఉద్యోగుల చేత పనులు చేయించుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రభుత్వ ఉద్యోగులు రోజురోజుకీ తగ్గుతున్న కొత్త ఉద్యోగ భర్తీలు చేయకపోవడంతో ఎం.ఏ. లు పి.హెచ్.డి. లు చేసిన నిరుద్యోగులు సంవత్సరాల తరబడి ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి హైదరాబాద్ మహానగరంలో కోచింగ్ సెంటర్లకు వెళ్ళి చదువుకునే నిరుద్యోగులకు నిరాశే మిగులుతుందని, తల్లిదండ్రులు చేతులు కాయ కాసేలా పనులు చేసి పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు పంపిస్తున్న తల్లిదండ్రులకు చివరకు నిరాశ నిస్పృహలకు లోనై పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారడంతో మానసికంగా ఇబ్బందులకు లోనై అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దృశ్యాల్లో మరెన్నో రాష్ట్రంలో వెలుగులో చూస్తున్నాం. యువతకు చదువుకున్న చదువుకు ఉద్యోగాలు రాకపోవడంతో మత్తు పదార్థాలకు, తాగుడుకు, జూదాలకు ఇతర వ్యసనాలకు డబ్బు అక్రమార్జనకులోనై వివిధ రకాల తప్పుడు పనులు చేస్తూ కటకటాల వెనకలకు పోయేంతవరకు సిద్ధమవుతున్నారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వ పెద్దలదేనని తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. ఒక ఉదాహరణ చెప్పాలంటే ఈసీఐఎల్ పరిసర ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ లలో ఒక కమిషనర్ 10 ఇండస్ట్రియల్ మున్సిపాలిటీలకు కమిషనర్ గా పనిచేస్తున్నారని ఇదే రిక్రూట్మెంట్ చేయకపోవడానికి గల నిదర్శనమని దీనిని ప్రజలు అంత గమనిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపి రిక్రూట్మెంట్ చేసి ప్రభుత్వం సజావుగా సాగేలా చూడాలని నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చదువుకున్న యువతకు సొంత వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం చొరవ చూపి వ్యాపారాలు పెట్టుకునేందుకు బ్యాంకుల నుండి ప్రభుత్వ తో సంయుక్తంగా సబ్సిడీ లోన్స్ ఇచ్చినట్లయితే యువత కొంతవరకైనా పెడదారిన పట్టకుండా ముందుకు సాగుతారని నిపుణులు తెలుపుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ప్రజల ఆర్థిక వ్యవస్థ మారడం లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నట్టు ప్రభుత్వాల వ్యవహారం జరుగుతుందని ప్రజలకు సేవ చేసే నాయకులు ఈ రోజుల్లో ఉన్నారా అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోతుందని మేధావులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి ఉద్యోగాల రిక్రూట్మెంట్ చేస్తారా లేక గాలికి వదిలేస్తారా వేచి చూడాలని మేధావులు అంటున్నారు.

TELANGANA STATE






# గ్యాస్ తంటాలు.. విద్యుత్ మంటలు

**సెంచరీ(మి.యూ.)కి చేరువలో ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగం**

**మార్చి మొదటి వారంలోనే రికార్డు స్థాయికి చేరిన కరెంట్ వాడకం**

**ఈపీడీసీఎల్ పరిధిలో 16 శాతం పెరిగిన విద్యుత్ డిమాండ్**

**34 డిగ్రీల ఉష్ణోగ్రతలే వినియోగ పెరుగుదలకు ఒక కారణం**

**గ్యాస్ కొరతతో ఎలక్ట్రిక్ స్టౌలు, ఇండక్షన్‌ల వినియోగం మరో కారణం**



విశాఖపట్నం: ఎక్కడో విదేశాల్లో బాంబు దాడులు జరుగుతుంటేం ఇక్కడ విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. సాగర నగరంలో ఒకవైపు భానుడు నిప్పులు చెరుగుతుంటేం మరోవైపు అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ మేఘాలు ఇళ్లల్లో 'విద్యుత్ మంటలు' రేపుతున్నాయి. ఈ అసాధారణ పరిస్థితుల ప్రభావంతో నగరంలో విద్యుత్ వినియోగం గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. మండుతున్న ఎండల నుంచి ఉపశమనం కోసం ఓవైపు ఏసీలు, కూలర్లు గిర్రున తిరుగుతుండగాం మరోవైపు యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరతకు ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టౌవ్‌ల వినియోగం ఊపందుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో గతేడాదితో పోలిస్తే ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరుకుంది. గత పది రోజులుగా రోజువారీ వినియోగంలో సుమారు 16 శాతం అదనపు లోడు నమోదవుతోంది.

### మార్చిలోనే మండుతున్న ఎండలు

నగరంలో ఎండల ప్రభావం మంటపుట్టిస్తోంది. నడివేసవి రాకముందే ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుకుంటున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయికి చేరుతోంది. గాలిలో ఉష్ణోగ్రతలు 32--34 డిగ్రీల లోపే నమోదవుతున్నా.. ఉక్కబోత మాత్రం 40 డిగ్రీల ప్రభావాన్ని చూపిస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి వేసవి మరింత ఇబ్బందికరంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రజల్లో ఇప్పుడే గుబులు పుట్టిస్తున్నాయి. వేడి నుంచి ఉపశమనం పొందడానికి అంతా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను విపరీతంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈపీడీసీఎల్ పరిధిలో మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారం నుంచి విద్యుత్ వాడకం పెరుగుతుంది. కానీ ఈసారి మార్చి మొదటి వారం నుంచే డిమాండ్ గరిష్ట స్థాయికి చేరింది.

### 16 మిలియన్ యూనిట్లు అదనం

ఈపీడీసీఎల్ పరిధిలో మార్చి నెలలో ప్రతి రోజూ సగటున 78 నుంచి 81 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతుంటుంది. అయితే భానుడి ప్రతాపంతో ఈ వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. గత కొద్ది రోజులుగా రోజువారీ సగటు విద్యుత్ వినియోగం కంటే 14 నుంచి 16 మిలియన్ యూనిట్లు అధికంగా నమోదవుతోంది. ప్రతి రోజూ వినియోగం సెంచరీకి (100 మిలియన్ యూనిట్లు) చేరువలో ఉండటం గమనార్హం. ఈ నెల 7వ తేదీన 96.50 మిలియన్ యూనిట్లు, 12వ తేదీన 96.37 మిలియన్ యూనిట్లుగా నమోదుకావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

### 'ఇండక్షన్' వినియోగం పెరుగుదల

విద్యుత్ వినియోగం పెరగడానికి కేవలం ఎండలు మాత్రమే కారణం కాదు.. విదేశాల్లో జరుగుతున్న యుద్ధం కూడా పరోక్షంగా ఈపీడీసీఎల్‌పై భారం వేసింది. యుద్ధం కారణంగా వంటగ్యాస్ సరఫరాలో అనిశ?చతి, పెరిగిన సిలిండర్ ధరల ప్రభావం నేరుగా సామాన్యుడి వంటగదిపై పడింది. చాలామంది వినియోగదారులు వంటగ్యాస్‌కు బదులుగా ఇండక్షన్ స్టౌవ్‌లు, ఎలక్ట్రిక్ స్టౌవ్‌లు, ఇమ్మెర్షన్ హీటర్లను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా గృహ వినియోగంలో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ఒక్కో ఇంట్లో వినియోగించే ఇండక్షన్ స్టౌవ్‌లు గ్రిడ్‌పై తీవ్రమైన అదనపు భారాన్ని మోపుతున్నాయి.

### అధికారుల కసరత్తు

శ్రీకాకుళం, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు జిల్లాలతో పోలిస్తే విశాఖ నగరంలో డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సాధారణంగా విశాఖలో ఈ సమయంలో 25 నుంచి 28 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండాలి.. కానీ ఈసారి అది 31 మిలియన్ యూనిట్లు దాటుతోంది. పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏపీఈపీడీసీఎల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. సాయంత్రం వేళల్లో (పీక్ అవర్స్) గరిష్ట డిమాండ్ 4800 మెగావాట్ల మార్కును దాటుతోంది. ఈ పరిస్థితుల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు తలెత్తకుండా తనిఖీలు చేపట్టడంతో పాటు, నిరంతర సరఫరా కోసం గ్రిడ్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు.

### విద్యుత్ పొదుపు పాటించాలి

డిమాండ్ పెరుగుతున్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. నిరంతరం సర్కిల్స్ వారీగా సమీక్షలు నిర్వహిస్తూ.. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. వినియోగదారులు కూడా అనవసరమైన విద్యుత్ వాడకాన్ని తగ్గించి సహకరించాలి.